వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 22, మార్చి 2024 16 పేజీలు




## తాగునీటిపై క్షేత్రస్థాయిలో ఇబ్బందులు..
# లేకుండా చూడాలి

16 పేజీలో

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,ప్రభాతవార్త

వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబందిత అధి కారులను ఆదేశించారు. గురువారం కలెక్టరే ట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 461 గ్రామ



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 04



- ఎంపి సీటుపై వీడని పీఠముడి, ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్..
- దొమ్మటి సాంబయ్య, పసునూరి దయాకర్, బొడ్డు సునిత,
- సింగారపు ఇందిరా, పరంజ్యోతిల తీవ్ర ప్రయత్నాలు...
- ఐదుగురిలో ఎవరికి దక్కునో..?

2 పేజీలో

## ఓరుగల్లు హస్తం పార్టీలో..
# ఉత్కంఠత

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన ప్పటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను ప్రకటించడానికి ఆచితూచి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపి సీట్లు ఉండగా అందులో నాలుగు ఎంపి అభ్యర్థులను ప్రకటించిన విషయం విధితమే. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఒక్కో పార్లమెంట్ స్థానానికి మూడు నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతుండటంతో ఒక్కో గెలువు గుర్రాల కోసం డిల్లీ పెద్దల సమక్షంలో గత రెండు రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరికొంత మంది మంత్రులు, సోనియా, రాహుల్, ప్రియాక, కేసి వేణు గోపాల్‌తో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తుండటంతో ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ముఖ్యంగా చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన వరంగల్ ఎంపి సీటుపై

## కార్యదర్శుల బదిలీ ఉత్తర్వుల్లో ....
# అంతర్యమేమిటి

- ఎన్నికల కోడ్ కూసినా పంచాయతీ కార్యదర్శుల 9 మంది బదిలీ ఉత్తర్వులు
- అప్రమత్తమైన ములుగు జిల్లా కలెక్టర్
- డిపీఓ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- ఐఏఎస్ పేరు చెప్పి డబ్బులు వసూళ్ళా ?
- మీటింగ్ నుండి బయటికి పంపించిన కలెక్టర్
- నిబద్ధతకు మచ్చ తెచ్చేందుకు యత్నించిన అధికారి
- ములుగు జిల్లాలో చర్చనీయాంశంగా మారిన డీపీఓ తీరు

వివరాలు 2 లో..





వాజేడు మార్చి 21, ప్రభాతవార్త : ములుగు జిల్లా పంచాయతీ అధికారి తీరు పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో ఓ ఐఏఎస్ అధికారి పేరు చెప్పి డబ్బుల వసూళ్లకు పాల్పడటం పట్ల ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కోడ్ సమయంలో 9 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఎన్నికల కోడ్ సమయంలో జిల్లా కలెక్టర్ సంతకంతో ములుగు డీపీఓ కార్యాలయం నుండి రావడంతో సదరు ఎంపీడీఓలు పంచాయతీ కార్య దర్శులను ఎలా రిలీవ్ చేయాలో తెలియక సతమతమయ్యారు. ము లుగు జిల్లాలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న కలెక్టర్ కు ఈ విషయం ఆలస్యంగా తెలువడంతో ఆమె సదరు అధికారిని సమావేశం ఎంతో

## ఆగని బెల్ట్..
# దందా





**కోడ్ అమల్లో ఉన్నా యధేచ్ఛగానే అమ్మకాలు**

**అబ్కారీ శాఖను శాసిస్తున్న మద్యం సిండికేట్**

**- పట్టించుకోని అధికారులు**

జనగామ, మార్చి21 ప్రభాతవార్త :

జిల్లాలో బెల్ట్‌షాపుల దందా జోర్ధార్‌గా కొనసాగుతుంది. మూడు బాటిళ్లు, ఆరు బీర్ల అమ్మకంగా తయారైంది. సాధారణ

వివరాలు 8 లో..



2 లో..

## ప్రభుత్వ ఔషధాలు..
# ప్రైవేట్ అమ్మకాలు

- రూ.80వేల విలువైన మందులు స్వాధీనం
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : ప్రభుత్వ ఔషదాలు ప్రైవేట్ మార్కెట్‌కు తరలించి అక్రమార్జనకు పాల్పడిన నిందితులు పట్టుపడ్డారు. పక్క సమాచారంతో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. రూ.80వేల విలువ చేసే మందులను, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్స్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఫార్మసిస్టు టి. నాగేందర్ ప్రభుత్వానికి సంబందించిన మందులు హైదరాబాద్‌కు చెందిన బలరాం దాసు అనే వ్యక్తికి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇంటో సోదా చేయగా ప్రభుత్వ మందులు లభ్యమయ్యాయి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ పంచనామా నిర్వహించి ఆ

## ఆయిల్‌ఫామ్ సాగుతో
# రైతన్న
## బంగారు భవిష్యత్తు





2 లో..

**-ఆయిల్ ఫామ్‌సాగులో అధిక దిగుబడులు**

**-తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడులు**

**-ఆయిల్‌ఫామ్‌చెట్లకు రోగనిరోదకం తట్టుకునే శక్తి ఉంది**

మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త

# ఆగని బెల్ట్ దందా..

**మొదటి పేజీ తరువాయి :**

సమయాల్లో ఎక్సైజ్‌శాఖ అధికారుల అండదండలతో వైన్‌షాపులను తలపించే విధంగా దందా సాగిస్తున్న బెల్ట్‌షాపు ఓనర్లు ఇప్పుడు ఎన్నికల సమయంలోనూ పెద్దగా వెనకడుగు వేయకపోవడం గమనార్హం. వైన్‌షాపులకు అనుబంధంగా నడుస్తున్న బెల్ట్‌షాపులు ఎన్నికల కోడ్ ఉన్నాకూడా ఇంకా దర్జాగానే అమ్మకాలు సాగిస్తుండటం గమనార్హం. శాసనసభ ఎన్నిల్లో పోలీసులు, టాస్క్‌పోర్స్ బృందాలు నిత్యం దాడులు నిర్వహిస్తూ లక్షల విలువచేసే మద్యాన్ని పట్టుకుంటున్నారు. ఇపునపడు లోకసభ ఎన్నికల గిరాకీ కూడా కాసింత ఎక్కువగానే ఉండడంతో సాధారణ సమయంలో రూ.20 అదనాన్ని ఇప్పుడు రూ.30నుంచి రూ.40వరకు అదనంగా రేట్లతో అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. ఎలక్షన్ షెడ్యూల్ విడుదలై వారం కావస్తున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా బెల్ట్‌షాపుల నిర్వహణ జోరు ఏమాత్రం తగ్గలేదు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ బెల్ట్‌షాపులు యధావిధిగా కొనసాగుతుండటం, పైగా బెల్ట్‌షాపు నిర్వాహకులను ప్రోత్సహించేలా వైన్‌షాప్ యజమానులు క్రెడిట్‌పై మద్యం సరఫరా చేస్తూ ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు బెల్ట్‌షాపులను అదుపు చేయడానికి పై పై దాడులు నిర్వహి స్తున్నారని జిల్లా ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్టు షాపులపై తగు చర్యలు తీసుకొని ఎన్నికలకోడ్ అమల్లోకి తీసుకరావాలని కోరుతున్నారు.

**-వైన్‌షాపు యజమానుల సహకారంతోనే బెల్ట్ దందా..:**

లోకసభ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ మద్యం అమ్మకానికి బెల్ట్‌షాపులు కొనసాగుతుండటం వీటికి అండగా వైన్‌షాపు యజమానులే ఉండటం గమనార్హం బెల్ట్‌షాపులకు మద్యం అమ్మకుండా చూడాల్సిన వైన్‌షాపు యజమానులు ఎన్నికల కోడ్ ఉన్నదని బెల్ట్‌షాపులను నిర్వహించకుండా మూసేస్తున్న నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని సదరు బెల్ట్‌షాపు యజమానికి ఖాతాలు పెట్టి మరీ మద్యం సరఫరా చేస్తూ అమ్మిన తరువాత డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారని, తెలిసిన వారికి తప్ప కొత్తవారికి బెల్ట్‌షాపులలో విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ మద్యాన్ని సరఫరా చేయడం, ఎన్నికలకోడ్ పేరుచెప్పి బెల్ట్‌షాపులలో మద్యం ధర అమాంతం పెంచి అమ్ముతుండడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**-కనిపించని ఎక్సైజ్ అధికారుల దాడులు..:**

జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్ట్‌షాపులలో మద్యం అమ్ముతున్న వాటిని అదుపుచేసే దిశగా ఎక్సైజ్ అధికారులు కనిపించడం లేదని జిల్లా ప్రజలు భావిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపు యజమానులు ఎన్నికల కోడ్ పేరుచెప్పి మరీ ఎక్కువ రేట్లకు మద్యాన్ని అమ్ముతున్నప్పటికీ బెల్ట్‌షాపులను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులకు బెల్ట్‌షాపులు కనిపించడం లేదా..? అని ఎన్నికల కోడ్‌కు ముందులాగే ఇప్పుడు కూడా బెల్ట్‌షాపులపై దాడులు చేయకుండా ఉండటంపై గ్రామాల్లోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో దాడులు ముమ్మరం చేసి బెల్ట్‌సాపులను కట్టడి చేయాలని, బెల్ట్‌షాపులకు అండగా ఉన్న వైన్‌షాపు యజమానులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఓరుగల్లు హస్తం పార్టీలో ఉత్కంఠత

**మొదటి పేజీ తరువాయి :**

ఇంకా ఉత్కంఠతన కొనసాగుతుంది. గత వారం రోజులుగా నేడో రేపో ప్రకటిస్తామని అదిష్ఠానం వైపు ఆశతో ఎదురుచూస్తున్న ఆశావాహు లందరు హైదరాబాద్ టూ డిల్లీ పెద్దల చుట్టు తమ గ్రాండ్ పాదరల వద్ద ప్రదిక్షణలు చేస్తున్నారు. గతంలో వరంగల్ పార్లమెంట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం అందులో మొదటగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను అదిష్టానం ఖరారు చేసింది. నేడో రేపో బిఆర్ఎస్‌ను వీడి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు దాదాపుగా బిజెపి నుండి టిక్కెట్ ఖరారైనట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మొదటి నుండి చర్చ జరిగినట్లుగా అద్దంకి దయాకర్ లేదా దొమ్మటి సాంబయ్య మధ్య పోటి ఉండటం దొమ్మటి సాంబయ్యకు కొందరు ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దాదాపు దొమ్మటి సాంబయ్యకే ఖరారు అవుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే వరంగల్ సిట్టింగ్ బిఆర్ఎస్ ఎంపి పసునూరి దయాకర్, మంత్రి కొండా సురేక ఆధ్వర్యంలో ఇటీవలనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం కొత్తగా పసునూరి పేరుకూడా తెరపైకి వచ్చింది. స్టేషన్ ఘన్‌పూర్ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన సింగారపు ఇందిరా కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. సెయింట్ పాల్ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి బొద్దు సునిత కూడా వరంగల్ టిక్కెట్ ఆశిస్తుంది. వరంగల్ ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పరంజ్యోతి కూడా ఎంపి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ ఐదుగురు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఏ అభ్యర్థి అయితే సునాయిసంగా గెలుస్తారో అదిష్టానం ఆలోచిస్తుంది. ఇదిలా ఉండగా ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం వరంగల్ ఎంపి అభ్యర్తిత్వంపై పీఠముడి వీడక పోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈ ఐదుగురిలో మరి అదిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో నేడో రేపో తెలియనుంది.







# ఆయిల్‌ఫామ్ సాగుతో
# రైతన్న బంగారు భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి :**



ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల జీవితం బంగారు భవిష్యత్తు అవుతుందని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం వార్త విలేకరితో మాట్లాడుతూ 2010కంటే ముందు రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన లేక జిల్లాలో ఆయిల్‌పంట సాగు తక్కువగా ఉండేదని 2010తర్వాత ఆయిల్‌ఫామ్‌పై రైతుల్లో అవగాహన పెరిగి పంటసాగుబడి జిల్లాలో అధికంగా పెరిగిపోయిందన్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో అధిక దిగుబడులు వస్తాయని తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడులు ఉంటాయన్నారు. ఆయిల్‌ఫామ్ చెట్లకు రోగనిరదకాన్ని తట్టుకునే శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర్‌పంట సాగుచేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ అంతరపంట మూడు సంవత్సరాల పాటు సాగుచేసుకోవచ్చుని దీనికి అంతరపంటలో వేసుకున్న పంటకు అదనంగా రాబడి వస్తుందని అదేవిధంగా ఆయిల్‌ఫామ్ తోట కూడా ఎపుగా పెరుగుదల ఉంటుందని ఈ ఆయిల్‌ఫామ్ నాల్గవ యెట నుండి కాపుకు వస్తుందని అన్నారు. బిందు సేద్యం పద్ధతిలో వాడుకుంటే రైతుకు నీటి వనరులు తక్కువగా ఉన్న ఈ పద్ధతి ద్వారా అదుపు చేసుకోవచ్చన్నారు. ఈ ఆయిల్‌ఫామ్ కాపు మొదటి కాపు నుండి 35సంవత్సరాల వరకు క్రాపు వస్తుందని అన్నారు. ఈ పంటకు చీడపీడల బెడద చాలా తక్కువని, ఆయిల్ ఫామ్ చెట్టు వేర్లు, కాండం చుట్టూ వ్యాపించి తక్కువ నీటిని గ్రహిస్తాయి. ఈ తోటకు కోతులు, కుక్కలు, దొంగల బెడద కూడా ఉండదన్నారు. ఈ పంట సాగుతో భూసారం కూడా పెరుగుతుందని ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. అధిక విటమిన్లు కలిగిన ఈ నూనెలో వంటలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ ఆయిల్‌ఫామ్ సాగుకు కూలీ ఖర్చులు కూడా తక్కువగానె ఉంటాయన్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో సూక్ష్మ పోషకాలైన బోరాన్, మెగ్నిషియం తప్పనిసరిగా వాడాలన్నారు. ఆకుమచ్చ, మొవ్వ కుళ్లు, బాగ్ వర్మ్, కాండము తడి తెగులు నుండి ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకోవాలన్నారు. దీని నివారణకు మోనోక్రోటోపాస్ ఒక మిల్లీ లీటరుకు ఒక గ్రామ్ బావిస్టిన్ కలిపి పిచికారి చేయాలన్నారు. ముఖ్యంగా చెట్టు, మొక్కల మొదలల్లో దున్నడం గాని, మట్టలను నరకడం గాని చేయవద్దని అలా చేస్తే కిరణజన్య సంయోగక్రియ ప్రక్రియ సరిగా జరుగగా మొక్క ఎపుగా పెరుగదని తెలిపారు. పండించిన పంటను రైతులు మార్కెట్‌కు తరలించేందుకు వీలుగా సమీపంలోని ఖమ్మంజిల్లాలో మార్కెటింగ్ సదుపాయం ఉందన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్‌సాగుపై దృష్టిపెట్టి అధిక రాబడులు పొందాలని సూచించారు.

# కార్యదర్శుల బదిలీ ఉత్తర్వుల్లో అంతర్యమేమిటీ ?

**మొదటి పేజీ తరువాయి :**

అధికారిని సమావేశం ఎంతో నిబద్ధతతో పంచాయతీ కార్యదర్శుల బదిలీల ఉత్తర్వులపై సంతకాలు చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన బదిలీ ఉత్తర్వులు సకాలంలో అందక ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో బదిలీ ఉత్తర్వులు ఆయా మండలాల ఎంపీడీఓలకు అందడంలో వారు ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ములుగు డిపిఒ కార్యాలయం నుండి మెయిల్ ద్వారా 9 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతకం చేసిన ఫైల్ సకాలంలో ఆయా మండలాల ఎంపీడీఓలకు వెళ్లాల్సి ఉండగా ఉత్తర్వులు ఆలస్యంగా అందడంలో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉత్తర్వుల అలస్యానికి కారణం ములుగు డీపీఓ స్వరూప ఐఏఎస్ అధికారి పేరు చెప్పి డబ్బులు వసూలుకు పాల్పడిందని, అందుకే ఉత్తర్వులు జారీ చేయడంలో ఆలస్యం అయినందున ఆమె పై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. సమావేశంలోనే అంతర్యం ఏమిటీ సదరు అధికారి డబ్బుల కోసం బదిలీ ఉత్తర్వులు ఆపినారా అనే సందేహం తలెత్తుతుంది. ఏకంగా వాజేడు మండలంలో త్రాగునీటిపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ తో కలిసి అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీ ఉత్తర్వుల ప్రస్తావన రావడంతో డీపీఓ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశం నుండి బయటికి వెళ్లమని గద్దిద స్వరంతో అన్నట్లు సమాచారం.

**ఉత్తర్వుల విషయంలో అసలేం జరిగింది...**

ములుగు జిల్లాలో పనిచేస్తున్న 9 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీ ఉత్తర్వుల జారీలో పెద్ద ఎత్తున డ్రామా జరిగింది. అసలు ఈ పంచాయతీ కార్యదర్శుల బదిలీ ఉత్తర్వులు జారీ చేయడంలో మొత్తం ముగ్గురు డీపీఓల ప్రమేయం ఉండటంతో అసలు డబ్బుల వసూళ్లకు పాల్పడిందెవరనేది తెలియాల్సి ఉంది. బదిలీలకు రంగం సిద్ధం చేసి ఫైల్ తయారు చేసింది ఓ అధికారి, ఫైల్ పై సంతకం చేసి మూవ్ చేసింది మరో ఇంచార్జీ అధికారి, కలెక్టర్ సంతకం చేసిన బదిలీ ఉత్తర్వులు పంపించకుండా నిర్లక్ష్యం చేసింది ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న అధికారిణి. కార్యదర్శుల బదిలీల విషయంలో డబ్బుల వసూళ్లకు పాల్పడింది ఎవరనేది స్పష్టత రావాల్సి ఉంది. అయితే జిల్లా కలెక్టర్‌కు తెలిసిన విషయంలో ఎన్నికల కోడ్ కు ముందే ఉత్తర్వులు అందజేయాల్సి ఉండగా ఓ ఐఏఎస్ అధికారి పేరు చెప్పి డబ్బుల అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి రావడం జరిగింది. వాజేడు లో త్రాగునీటి పై జరిగిన సమీక్షా సమావేశం ప్రారంభంలోనే కలెక్టర్ డీపీఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలిసిన సమాచారం ప్రకారం...,ములుగు జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కొంత మంది తమను బదిలీ చేయాలని గతంలో పనిచేసిన జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు అర్జీ పెట్టుకున్నట్లు తెలిసింది. ఆయన మేడారం ముందుగానే బదిలీలకు సంబంధించిన 10 మందితో కూడిన ఫైల్ సిద్ధం చేయగా, ములుగు జిల్లా నుండి మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు. మేడారం కారణంగా సదరు డిపీఓను జాతర పూర్తయ్యే వరకు ఇక్కడే విధులు నిర్వహించేలా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో మేడారం జాతర పూర్తయ్యే వరకు విధులు నిర్వర్తించాడు. అదే సమయంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవికి జిల్లా పంచాయతీ అధికారిగా ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో ఆయన కార్యదర్శుల బదిలీలకు సంబంధించిన ఫైల్ ను కలెక్టర్ టేబుల్ పైకి పంపించగా కలెక్టర్ పది మందితో కూడిన ఫైల్ లో మంగపేట మండలానికి చెందిన పేరూరులో పేరు కూడా ఉండటంతో అతడి బదిలీ పేరును తొలగించాలని ఫైల్ రిజెక్టు చేశారు. దీనితో తిరిగి ఇంచార్జీ డీపీఓ తుల రవి 9 మందితో కూడిన ఫైల్ ను కలెక్టర్ కు పంపించగా ఆమె ఫిబ్రవరి 27న సంతకం చేసి బదిలీ ఉత్తర్వులను డీపీఓ కార్యాలయానికి పంపించారు. వెంటనే ఉత్తర్వులను ఆయా మండలాల ఎంపీడీఓలకు పంపించాల్సి డీపీఓ స్వరూప పంపించకుండా నిర్లక్ష్యం చేశారు. విధిలేని పరిస్థితిలో ఎన్నికల కోడ్ అని చూడకుండా డీపీఓ కార్యాలయం నుండి ఆయా మండలాల ఎంపీడీఓలకు బదిలీ ఉత్తర్వులు అందాయి. కలెక్టర్ సంతకం పెట్టి సుమారు 20 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులను పంపించ లేదు. ఈ నిర్లక్ష్యం వెనుక మరేదో మతలబు ఉందనే అనుమానాలు వ్యక్తం చేస్తూ కొంత మంది కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా బాహాటంగా మాట్లాడుకోవం ఆ నోటా ఈ నోటా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడం జరిగింది. అలాగే కొంత మంది ఎంపీడీఓలు కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేయాలా వద్దా, ఒకవేళ అమలు చేస్తే ఎన్నికల కోడ్ ఉంది కదాని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోగా దీనిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఫోకస్ చేశారు. వాజేడు సమావేశంలో ఆమె డీపీఓ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, సమావేశం నుండి డీపీఓను బయటకు పంపించి సమావేశం కొనసాగించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మరింత లోతుగా విచారణ జరిపితే ఎవరెవరు ఇందులో ప్రమేయం ఉందో బయటికి వచ్చే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.



# ప్రభుత్వ మందులు పక్కదారి అక్రమంగా అమ్మిన ఉద్యోగి

పోచమ్మ మైదాన్, మార్చి 21, (ప్రభాతవార్త)

ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్లు వరంగల్ టాస్క్‌ఫోర్సు ఇంతేజార్గంజ్ పోలీసు సహకారంతో ప్రభుత్వ మందులను అక్రమంగా కాజేసి ప్రవేటు మందుల షాపులకు అమ్ముతున్నాడనే పక్కా




సమాచారంతో కాశీబుగ్గ పరిధిలోని నాగేందర్ ఇంట్లో సోదా చేయగా ప్రభుత్వానికి సంబంధించిన మందులను ఇతర వ్యక్తికి అమ్ముతూ ప్రత్యక్షంగా దొరికిన సంఘటన వరంగల్ కాశీబుగగగ పరిధిలోని ఓ సిటీలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్‌పెక్టర్అరవిండ్ కుమార్ అక్రమంగా విక్రయిస్తున్న మందుల పంచనామా నిర్వహించి ఆ మందులను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే

రీజనల్ ఐ హాస్పిటల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఫార్మసిస్టుగా పని చేస్తున్న నాగేందర్ కొద్ది సంవత్సరాలుగా డాక్టర్ ప్రిస్కిప్షన్‌లో రాసిన మందుల కంటే ఎక్కువ క్వాంటిటీ చూపిస్తు మందులను కాజేస్తూ ఒకేసారిగా పెద్దమొత్తంలో తనకు సుపరచితుడైన బలరాందాసు అతనికి గత కొన్ని



సంవత్సరాల నుండి అమ్ముతూ అక్రమంగా సంపాదిస్తున్నారు. ప్రభుత్వ పేదలకు ఉచితంగా పంపిణీ చేసే ప్రభుత్వ కంటి సంబంధిత మందులను అక్రమంగా కాజేసి డబ్బులకు బయట అమ్ముతున్నాడు. బలరాందాసు అనే వ్యక్తి హైదారబాద్‌కు చెందిన ఈ ఫార్మసిస్టు తలకోటి నాగేంద్ర దగ్గర ఆ మందులను తీసుకుని తనకు తెలిసిన ఇతర మందుల షాపులకు హోల్‌సేల్ ధరలకు అమ్ముతుః లాభం పొందుతున్నాడు. అనంతరం డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పంచనామా నిర్వహించి తదుపరి చర్యల గురించి స్థానిక ఇంతేజార్గంజ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి వారికి అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన ఆ మందుల విలువ సుమారుగా 80వేలు ఉంటుందని, అమోక్సిసిల్లిన్ అండ్ పొటాషియం క్లేవులానేట్ టాబ్లెట్లు మొత్తం 34 బాక్స్‌లు, ప్రతి బాక్స్‌లో 10 స్ట్రిప్స్ ఉంటాయని, ఒక్కో స్ట్రిప్స్‌లో 10 టాబ్లెట్లు ఉంటాయని, ఒక్కస్ట్రిప్ ధర 204 మొత్తం, 69,360, కంటి చుక్కల మందు 240 బాటిళ్ల, ఒక్కోబాటిల్ ధర 47.85 చొప్పున మొత్తం 11,484, అంతా కలిపి సుమారు 80,844 రూపాయలుగా వారు వెల్లడించారు.

## నేరాలు-దారుణాలు

# మొరం తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ల సీజ్.. ముగ్గురిపై కేసునమోదు

### - అక్రమంగా మొరం, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### - ఎస్ఐ కె.సతీష్‌కుమార్

బచ్చన్నపేట, మార్చి21 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లేదా మొరం తరలిస్తే చర్యలు తప్పవని బచ్చన్నపేట ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని కొన్నె గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న క్రమంలో తమకు అందించిన సమాచారం మేరకు పెట్రోలింగ్‌కు వెళ్లుతుండగా మొరం ట్రాక్టర్లను, మట్టితోడే జేసీబీని అదుపులోకి తీసుకుని జేసీబీ యజమాని వేముల లక్ష్మణ్‌గౌడ్‌తోపాటు ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు చెరుకు కృష్ణారెడ్డి, పసుల గురులింగం లపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇకపై ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మొరం, లేదా ఇసుక, కలప తరలించినచో కేసులు తప్పవని హెచ్చరించారు.

# హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 21 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆ యన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు, మూడు నెలలనుండి విష జ్వరాలు, కీళ్లనొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం, వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు అధికారులకు ఏ మాత్రం పట్టనట్లుగా ఉంటున్నారని విమర్శించారు. డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామాలలో విస్తరించిన జ్వరాలను అదుపు చేసేందుకు ఏదో ఒక గ్రామంలోహెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి రోగుల నుండి బ్లడ్ తీసుకొని పోవడమే తప్ప తిరిగి రోగుల వద్దకు రిపోర్ట్‌లు మాత్రం చేరే పరిస్థితి లేదన్నారు. డాక్టర్లు అనుసరిస్తున్న నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు ప్రభుత్వ హాస్పటల్ మీద నమ్మకం లేక ప్రైవేట్ హాస్పటల్స్‌లో చూపించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యానికి డబ్బులు లేక కొన్నిచోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రెండు, మూడు రోజులు హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి విష జ్వరాలు, కీళ్లనొప్పులను అరికట్టే ప్రయత్నం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.. మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, మేగడ రాములు, వెంకటయ్య, కాల్వ వెంకటేశ్వర్లు, మా ధవరావు, గోపి, కోటేశ్వరరావు, అనంతుల వెంకట్‌నారాయణ, సైదులు, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభ చైర్మన్ ధనఖర్

పోచమ్మ మైదాన్, మార్చి 21, (ప్రభాతవార్త)

ఇటీవల రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనా వద్దిరాజు రవిచంద్రకు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్‌ఖర్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభ్యులు మీ సేవల పట్ల మరింత నమ్మకం కలిగి విశ్వాసం వ్యక్తం చేసూనత రాజ్యసభకు తిరిగి ఎన్నుకున్నారని తన సందేశంలో చైర్మన్ పేర్కొన్నారు. రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత ఎంపి వద్దిరాజు రవిచంద్ర చైర్మన్ ధన్‌ఖర్‌ను ఢిల్లీలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రతో చైర్మన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేవాలయం అనగా పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరిపేందుకు మీ అనుభవం చాలా అవసరమని, పేర్కొన్నారు. మీ సమయ స్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమర్థత, వ్యక్తీకరణ పార్లమెంట్ ఔనత్యాన్ని మరింత



పెంచగలవని, మీతో కలిసి పని చేయడానికి తాను ఎదురు చూస్తున్నానని వద్దిరాజుతో చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ జగదీష్ ధన్‌ఖర్‌కు రవిచంద్ర హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధిహామి కూలీలకు 200రోజుల పనులు కల్పించాలి

పెన్‌పహాడ్,21మార్చి,(ప్రభాతవార్త):

జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులులేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని,వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాధిహామి పనులు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డి మాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడం, ఎస్సారెస్పి కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడా బోర్లు బావులు ఉన్న దగ్గరే వరి పంట సాగు చేశారని,వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాది పని కల్పించి ఆదుకోవాలని అన్నారు.మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను,మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు,ఉపాదికూలీలు మంజుల,నీలిమ,కవిత,ఉపేంద్ర,వెంకన్న,మల్లయ్య,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగు నీటి సమస్య రాకుండా చేయాలి

### తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,21మార్చి,(ప్రభాతవార్త):

వేసవికాలం సమీపించినందున గ్రామాలలో త్రాగునీటి సమస్యలు రాకుండా చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, అన్నారు.గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తాగునీటికి సంబందించిన బోర్లను,హ్యాండ్ పంప్‌లను పరిశీలించి గ్రామాలలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు,ఆర్ఐ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 21 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీసేవ ఉత్సవములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమంలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖకు శిక్షణ కానిస్టేబుళ్లు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- ట్రైనీ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాని ్న మరింత పెంపొందించేందుకు తొమ్మిది నెలల శిక్షణ చాలా కీలకమైనదని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమీషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టిస్ శిక్షణను పోలీస్ కమీషనర్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘకాలంపాటు సగర్వంగా అందించబోయే



సేవలకు శిక్షణ చాలా కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావాల్సి న శక్తి సామర్ధ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ పోలీస్‌శాఖకు



పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి గణేష్, ఏసిపి రవి, ఏఆర్ ఏసిపి నర్స య్య, ఆర్‌ఐలు తిరుపతి, అప్పలనాయుడు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# కిరణ్‌కు ఐఎఫ్‌టియు నివాళులు

కార్పొరేషన్, మార్చి21, ప్రభాతవార్త:- ఐఎఫ్‌టియు రాష్ట్రనాయకుడు మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కిరణ్ మృతి పట్ల ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కమిటి అధ్యక్షులు వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్యలు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందారన్నారు.. వారు కార్మిక ఉద్యమానికి కిరణ్ ప్రగతిశీల ఉద్యమాలకు, ఆటో కార్మికులకు అండగా ఉంచడంలో ముఖ్య భూమిక పోషించారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందు నుండి పోరాడిన వ్యక్తి కామ్రేడ్ కిరణ్ అన్నారు. కిరణ్ కుటుంబానికి ఐఎఫ్‌టియు ఖమ్మంజిల్లా కమిటి తరుపున సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి



**నెంబర్ ప్లేట్ లేని 6వాహనాలపై కేసు నమోదు**

**ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు**


క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు తెలిపారు. ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు పర్యవేక్షణలో గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జెడ్పి సెంటర్ వద్ద శుక్రవారం ఆయన వాహన దారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. అదే విధంగా నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆరు ద్విచక్ర వాహనాలపై ఖమ్మంవన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో 420/511 మరియు ఎంవి చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వాహనాలపై దృష్టి సారించి స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# వైద్యసేవలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి



**కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్**

ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- రాష్ట్ర ప్రజారోగ్య, కుటంబ సంక్షేమశాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ ఖమ్మంజిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలన అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్ల వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైసేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్యమిషన్, జాతీయ



కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయకుష్ఠ నివారణ కార్యక్రమం అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాలపై రివ్యూచేశారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలుపర్చాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో సిసెక్షన్ ఆపరేషన్‌లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ ్బంది ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓలు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారాం, డిఐఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డిఎల్‌ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశినాద్, ఎన్‌హెచ్‌ఎండిపిఓ నీలోహన, సిబ్బంది పాల్గొన్నారు.



# కాటారం వార్త

**కాటారం, కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం**

## కార్మికోద్యమ నాయకుడు వి.కిరణ్‌కు ఘన నివాళి

ప్రభాతవార్త- బాలసముద్రం:



సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు, ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆటో అండ్ మోటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వి.కిరణ్ గురువారం మధ్యాహ్నం 3గంటలకు అమరులయ్యారు. వారికి సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ, రాష్ట్ర కమిటీ తరుపున విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని కిరణ్ కుటుంబానికి సంతాపాన్ని ప్రకటిస్తున్నామన్నారు. వీ.కిరణ్ స్వస్థలం నిజామాబాద్ సరిహద్దు దగ్గరలోని సారంగాపూర్ గ్రామం మండలం నిజామాబాద్ పాపమ్మ నారాయణ తల్లిదండ్రులు. నిజామాబాద్ నుండి హైదరాబాద్‌కు వలస వచ్చాడు. ఇక్కడ ఆటో నడుపుతూ ఆటో యూనియన్‌నే ఏర్పాటు చేశాడు. తెలంగాణ ప్రగతి శీల ఆటో యూనియన స్థాపించంలో తనే వ్యవస్థాపకుడు. 1997లో ప్రారంభించిన ఆటో యూనియన్‌లో వేలాది మంది సభ్యులయ్యారు. నేడు హైదరాబాద్‌లోనే ఐఎఫ్టియు ఆటో యూనియన్ ప్రసిద్ధిగాంచింది. ఆటో కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేశాడు. అనేక ఉద్యమాలు జరిపాడు. అనేక కేసులు ఎదుర్కొన్నాడు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడు. అనేక కేసులు ఎదుర్కొన్నాడు. జైలుకు కూడా వెళ్లాడు. కార్మికుల కష్టజీవుల కష్టాన్ని తెలిసినవాడు. ధనిక పేద వర్గాల మధ్య ఇంత వ్యత్యాసం ఎందుకు ఉందని ప్రశ్నించేవాడు. అందరికీ సమానమైన హక్కులు వావాలని పోరాడేవాడు. ప్రజాస్వామ్యం కోసం పరితపించేవాడు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిషలు పోరాటం చేశాడు. ఆటోఅండ్ మోటార్ యూనియన్ సభ్యుల్ని కార్మికుల్ని ఏకం చేసి తీవ్ర ఉద్యమాలు చేశాడన్నారు. ముఖ్యంగా అసమానతలు లేని సమాజం కోసం పరితపించేవాడు. మూడు దశాబ్దాలుగా ప్రజాపంథా పార్టీలో, ఐఎఫ్‌టియు కార్మిక సంఘంలో కొనసాగుతున్నాడు. సమసమాజం కావాలని, నూతన ప్రజాస్వామ్యం కోసం పోరు సల్పాడు. గత సంవత్స రం కిరణన క్యాన్స ర్‌కు గురయ్యాడు, రెండు సార్లు సర్జరీలు జరిగాయి. అయినా క్యాన్స ర్ ఆదిపత్యం వహించడంతో అమరుడయ్యాడు. వీ.కిరణ్‌కు ఇద్దరు పిల్లలు నరేష్, మహేశ్వరిలు ఉన్నట్లు శుక్రవారం ప్రగతినగర్ జవహార్‌నగర్ దగ్గరలోని అంబేద్కర్ నగర్ స్మశాన వాటికలో మధ్యహ్నం 12గంటలకు అంతక్రియలు జరుగనున్నట్లు తెలిపారు.

## నూతన జాతీయ విద్యావిధానం రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :



ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతికత వైపు అడుగులు వేస్తూ ముందుకు వెళ్లుతుంటే నేటి మన దేశ పాలకులు అంధ విశ్వాసాల వైపు విద్యార్థులను తీసుకవెళ్లుతున్నారని, విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్య కాషాయీకరణ, కార్పోరేటీకరణను ప్రోత్స హించే విధంగా వారి విధానాలు ఉన్నాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ అన్నారు. గురువారం కేయూ వృక్షశాస్త్ర విభాగం సమావేశమందిరంలో నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దుచేయాలని కేయూ విద్యార్థి నాయకులు కామగోని శ్రావణ్, మున్నా గణేష్, ఉప్పుల శివల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా కాషాయీకరణ, కార్పోరేటీకరణ చేసే విధంగా తన అడుగులు వేస్తుందని, అలాగే మనువాద సిద్ధాంతాన్ని అమలు పర్చుడంలో భాగంగా నూతన జాతీయ విద్యావిధానం 2020ని తీసుకవచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రొఫెసర్లు బుద్ధిజీవులు, మేధావులు ఈ దేశాభివృద్ధి ఆకాంక్షించే ప్రతీ పౌరుడు అశాస్త్రీయతకు అంధ విశ్వాసాలకు అబూత కల్పనలకు కార్పోరేటీకరణకు, కర్మ సిద్ధాంతాలకు వేదిక కాబోతున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ గోపాల్‌రెడ్డి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. సమావేశంలో యూనివర్శిటీ, ఆర్ట్స్ కళాశాల, కేడీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలి

**-శాస్త్రీయ విద్యాసాధనకు పోరాడదాం**

**-సనాతన దర్మానికి ఆధారంగా తీసుకువస్తున్నదే ఈ నూతన విద్యావిధానం**

**-అశాస్త్రీయ, బ్రాహ్మణీయ ఫాసిజాన్ని తరిమికొడుదాం**

**-డా.ఎంఎఫ్.గోపినాథ్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ

ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతిక వైపు అడుగులు వేస్తూ ముందుకు వెళుతుంటే నేటి మన దేశ పాలకులు అందవిశ్వాసాల వైపు విద్యార్థులను తీసుకెవెళ్తున్నారని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యా కాశాయికరణ, కార్పొరేటీకరణను ప్రోత్సహించే విధంగా వారి విధానాలు ఉన్నాయని ప్రముఖ కార్మికాయలజిస్టు డా.ఎం.ఎఫ్ గోపినాథ్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ వృక్ష శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో నూతన జాతీయ విద్యావిధానం-2020ని రద్దు చేయాలని, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కామగోని శ్రావణ్, మున్నా గణేష్, ఉప్పుల శివల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా విచ్చేసిన డా.గోపినాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విద్యకాషాయికరణ, కార్పొరేటీకరణ చేసేవిధంగా తన అడుగులు వేస్తుందని అలాగే మనువాద సిద్ధాంతాన్ని అమలు పరచడంలో భాగంగా నూతన జాతీయ



విద్యావిధానం-2020ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే పాఠ్యపుస్తకాలలో భగత్ సింగ్ అంబేద్కర్ లాంటి మేదావుల చరిత్రతో పాటు జీవ పరిమాణ సిద్ధాంతం అయిన డార్విన్ సిద్ధాంతాన్ని మాండలీఫ్ అవర్తన పట్టికను తొలగించే కుట్ర చేస్తుందన్నారు. నూతన విద్యావిధానం అనే పేరుతో అశాస్త్రీయమైన అందవిశ్వాసాలతో కూడుకున్న విద్యావ్యవస్థను దేశం కరోనా సమయంలో బిక్కుబిక్కుమంటూ ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఎలాంటి చర్చ లేకుండా ఆగమేఘాలపై ఎన్ఈపి-2020ని తీసుకువచ్చిందని సాంస్కృతి, సాంప్రదాయాల మాటున ఈ దేశంలోని సంపద కొద్దిమంది చేతిలోనే ఇంకా కేంద్రీకరించబడడానికి సామాజిక సమానతలను పెంచి పోషించడానికి బిజెఇ ప్రభుత్వం చట్టబద్ధం చేసే చుట్టుం లాంటిదే. ఈ నూతన విద్యావిధానం అని వారు దుయ్యబట్టారు. గత మూడు వేల ఐదు వందల సంవత్సరాల నుండి ఈ దేశం విచ్ఛిన్నం చేయబడిందని, ఎంతో మందికి ఈ దేశంలో భూమిపై చదువుపై హక్కులు లేకుండా చేసిన సనాతన ధర్మానికి ప్రతిరూపమైన మనుధర్మ శాస్త్రానికి మరల మన భావితరాలపై రుద్దే చర్య చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం రాక ముందుకు గతంలో ఈ దేశ ప్రజలను పరిపాలించిన సనాతన దర్మం ఎంత మంది ప్రజలను అభివృద్ధి పదంలో నడిపిందో చూడాలని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ దేశ మూలవాసుల నిచ చరిత్రను ఖూనీ చేసి కొందరు అంద విశ్వాసాలను అభూత కల్పనలను మన మెదల్లలో బలవంతంగా చొప్పించారని, ధ్వజమెత్తారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యారంగాలలో ఉపాధి రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందుతుంది కానీ అంద విశ్వాసాలను నమ్ముకొని అభివృద్ధి చెందిన దేశం ప్రపంచ పటంలో ఏ ఒక్క దేశం కూడా లేదని వారు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పింగిళి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్ శంకర్‌నారాయణ సార్ మాట్లాడుతూ ఎన్నో సిరి సంపదలకు నియలమైన ఈ దేశం భారత ప్రజలది అని, ఇది అభివృద్ధి పదంలో నడవాలంటే ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని తమ హక్కులను సాధించుకున్నప్పుడే ఈ దేశం ఆర్థిక అసమానతలు లేని దేశంగా ప్రపంచ పటంలో నిలుస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అందరికి హక్కులను భారత రాజ్యాంగం ప్రసాదించిందని, కానీ అది ఓర్వలేని కొందరు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్భాలు పలకడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. విద్యార్థులు, ప్రొఫేసర్లు, బుద్ధిజీవులు, మేదావులు, ఈ దేశ అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి పౌరుడు అశాస్త్రీయతకు అంద విశ్వాసాలకు అబూత కల్పనలకు, కార్పొరేటీకరణకు కాషాయికరణకు, కర్మ సిద్ధాంతానికి వేదిక కాబోతున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్‌న టీచర్ గోపాల్‌రెడ్డి, వివిధ విద్యా సంఘాల నాయకులు, మాట్లాడారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ విద్యార్థులు, యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జంగాను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రభాతవార్త- బాలసముద్రం



తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అయిల్ సీడ్స్ అండ్‌ద గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా జంగా రాఘవరెడ్డిని ఆయన ఫామ్‌హౌస్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరళివచ్చి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పది పరీక్ష

ప్రభాతవార్త- బాలసముద్రం

పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా గురువారం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసింది. 11992 మంది విద్యార్థులకు గాను 11979 మంది విద్యార్థులు (99.89) శాతం హాజరైనట్లు అలాగే ప్రైవేటు విద్యార్థులు 12 గాను 9మంది హాజు కాగా 75 శాతం హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎండి.అబ్దుల్‌హై ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రెండు పరీక్షా కేంద్రాలను, శిక్షణ కలెక్టర్ ఒక పరీక్ష కేంద్రాన్ని, జిల్లా పరిశీలకులు ఐదు పరీక్ష కేంద్రాలను, జిల్లా విద్యాశాధికారి ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్‌లు కలిసి తొమ్మిది పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## అరూరికి అభినందనల వెల్లువ

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఇటీవల బిజెపి పార్టీలో చేరిన సందర్భంగా వర్దన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్‌కి హన్మకొండలోని ఆయన నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజా ప్రతి నిధులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగురవేయాలని, వర్దన్నపేట నియోజక వర్గంలోని తనని నమ్ముకున్న కార్యకర్తలను నాయకులను, బిజెపి నాయకులను కార్యకర్తలను కలుకొని ముందుకు వెళ్లి నరేంద్రమోడీ నాయకత్వంలో రాభోయే రోజుల్లో పార్టీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## పశు వైద్య శిబిరాలు ఏర్పాట్లు

**-వ్యాధులకు గురైన పశువులకు ఉచిత మందుల పంపిణీ**

**-పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో మండలంలోని జిలుగుల, జగన్నాథపూర్ గ్రామంలో పశువైధ్యులు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 350 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిఏహెచ్ఓ డాక్టర్ వెంకట నారాయణ, పశు వైద్యాధికారులు దీపిక, అర్చన, పశు వైద్య కళాశాల అధ్యాపక బృందం సభ్యులు ఉషారాణి, సురేష్, విజయలక్ష్మి, ఆనంద్, అమృత్, సంపత్ వంశీకృష్ణ, శ్రీను, రమ్మయ, విజయ భాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రమేష్, తేజ, సిబ్బంది వనజారాణి, వేణుగోపాల్, కనకయ్య, ఉమా, 39 మంది యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌బీ కళాశాలలో గోల్డెన్‌జూబ్లీ సెలబ్రేషన్ క్రీడాపోటీలు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :



వరంగల్ ములుగురోడ్డు సమీపంలోని ఎల్‌బీ కళాశాలలో గోల్డ్ జూబ్లీ సెలబ్రేషన్స్ పురస్కరించుకుని కళాశాలలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణ డీహెచ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ యాభై సంవత్సరాల కాలంలో కళాశాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో కళాశాలకు పేరు ప్రఖ్యాతలు సంపాదించినట్లు తెలిపారు. ఈ కళాశాలలో అనేకమంది క్రీడాకారులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడా కోట ద్వారా ఉన్నత ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, పీడీ బి.ప్రభాకర్, కళాశాల అధ్యాపకులు రమణారెడ్డి, రాజేశ్వరరావు, శృతి, రజని, రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ సదానందం, రవీందర్, రాధిక పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక పరిపక్వత

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :

ఆధ్యాత్మికతతో మానసిక పరిపక్వత అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో గురువారం ఉదయం శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, కన్హా శాంతివనం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధ్యానం, రిలాక్సేషన్, స్వచ్ఛతల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. 21వ శతాబ్దపు ప్రస్తుత విద్యార్థి, యువత చాలా ఒత్తిడిలో ఉన్నారు. కీలక ఉపన్యాసం చేసిన విశ్రాంత ఐపీఎస్ అధికారి పూర్వపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఆదిత్య ఆర్య మాట్లాడుతూ ధ్యానంతో మనస్సు, హృదయాన్ని సమన్వయ పరచవచ్చునన్నారు. వీటి సమన్వయంతో ఏదైనా సాధ్యం అన్నారు. మనస్సు ఎప్పుడైనా క్లిష్టంగా ఉంటుందని, హృదయం సింపుల్‌గా ఉంటుందన్నారు. వివిధ అంశాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి విచ్చేసిన డాక్టర్ అరిహంత మాధవ మోహన్ మాట్లాడుతూ అంతర్గత శాంతి ద్వారా బహిర్గత శాంతి వస్తుందన్నారు. లోకల్ ఇన్‌చార్జి శారద, రమణ, ఆచార్య గార్లపాటి అచ్చయ్యతోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడాతో సంపూర్ణ ఆరోగ్యం

రాయపర్తి,మర్చి,ప్రభాతవార్త



పోషక లోపంతో బాదపడుతున్న పిల్లలకు పోషక అహారం అందించెందుకు ప్రభుత్వం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని తీసుకోచ్చిందని సిడిపివో దెబొరా అన్నారు. గురువారం రాయపర్తి మండలం మైలారంలోని ఎస్సి కాలనిలో ఉన్న అంగన్‌వ్వాడి కేంద్రంలో పోషన్ అభియన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడీపీవో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అరోగ్యం కాపాడుకోవడానికి పోషకలు కల్గిన అహారం, కోర్రలు, ఉదలు, అరికెలు, జోన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలు, తదితర పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, సూపెర్వైజర్, సత్యవతి, అంగన్‌వాడి టిచర్ ప్రమీల రాజశ్వరి, గర్భిణిలు తదితరుల పాల్గోన్నారు.

## కేజిబివి పాఠశాలలో కళాజాత ప్రదర్శన

### ఆడ పిల్లలపట్ల వివక్ష తగదు

### బాలరక్ష భారత్ సంస్థ టి.రవి కుమార్

**ములుగు, మార్చి 21, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని మాధవరావు పల్లె గ్రామ పరిధిలోని కేజీబీవి పాఠశాల సమీపంలో కళా జాత కార్యక్రమాన్ని బాల రక్ష భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్యూర్ ప్లే ఆర్థిక సహాయంతో గత వారం రోజులుగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. సంస్థ సిబ్బంది తేజావత్ రవి కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన, ఆడపిల్ల, విద్య యొక్క ప్రాముఖ్యత, ఆడపిల్లలకు ఉన్నత చదువులు కొనసాగించేలా ప్రోత్సహించాలని తెలిపారు. కాగా లింగ సమానవత్వం వంటి విషయాలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే కాకుండా పాట, ఆట, నాటికల ద్వారా కూడా వారికి అవగాహన కల్పించారు. గత పది నెలలుగా 9 మండలాలు 50 పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం హన్మకొండ కుక్కమూడి సురేష్ పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిని కలిసి భూక్య జంపన్న

### బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తా.. బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ఏటూరునాగారం, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావును ఇటీవల బిఎస్పి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన భూక్య జంపన్న ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వెంట రిటైర్డు ఆర్మీ మాజీ జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీలో చేరిన భూక్య జంపన్న, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం బిక్షపతి గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు రాజు గంగపుత్ర, మాజీ తాడ్వాయి మండల అధ్యక్షులు రాజబాబు, ఏటూరునాగారం మాజీ మండల అధ్యక్షులు ఎంపెల్లి రాజులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో కలిసి లక్ష్మణ్ బాబును శాలువాతో సత్కరించారు. భూక్య జంపన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని అన్నారు. బిఆర్ఎస్ బాటలో ఆర్ఎస్పీ బాటలో కేసిఆర్ బాటలో కేటిఆర్ బాటలో నడుస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ములుగు జిల్లాలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు కంకణబద్దులమైనామని తెలిపారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ బాబు ఆధ్వర్యంలో తామంతా పనిచేసి పార్టీని బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## రీసెర్చ్ సామాజిక స్పృహతో కలిగి ఉండాలి

### శ్రీచైతన్య విద్యాసంస్థల కృషి అభినందనీయం

### శ్రీ చైతన్య మహోత్సవంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి21, ప్రభాతవార్త:**

రీసెర్ చ్రపట్ల విద్యార్థులలో సామాజిక దృక్పథం కలిగి ఉండాలని, విద్యతో పాటు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. పొన్నేకల్‌లోని శ్రీ చైతన్యఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రీసెర్చ్‌లో సాంస్కృతిక కార్యాక్రమాల కొరకు రెండు రోజుల పాటు నిర్వహించే శ్రీ చైతనోత్సవ్ 2024ను ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్టేట్ బోర్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ



ఏ.పుల్లయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉజ్వల్ కుమార్ బెహరా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో విద్యార్థులు రీసెర్చ్ పట్ల సామాజిక స్పృహతో ఎలా ఉంటారో ప్రస్తావించారు. శ్రీచైతన్య విద్యార్థులు కూడా మరింత సామాజిక స్పృహతో సమాజానికి ప్రస్తుతం కావాల్సి న సేవ చేయాలని విద్యార్థులు దీనిని ఒక బాధ్యతగా నిర్వహించాలన్నారు. సామాజిక బాధ్యతగా బ్లడ్ డోనేషన్, అనాధాశ్రమల సందర్శన వంటి కార్యక్రమాలు



నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సెక్రటరీ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యపట్ల మరింత శ్రద్ధగా ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని నూతన ఆవిష్కరణలకు మరింత బాధ్యతగా సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల్‌కుమార్ బెహరా, కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సీఈవో శ్రీనివాస్, ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు సుదర్శన్, రాజేష్, కృష్ణ ప్రసాద్, డాక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎఐటియుసి నాయకులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

సింగరేణి ఓసిపి 3 సిహెచ్‌పిని ఎఐటియుసి నాయకులు గురువారం సందర్శించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ గంధం సాంబశివ రావు మాట్లాడుతూ సిహెచ్‌పిలో ఫైర్ కోల్‌తో కార్మికులు ఇబ్బంది పడుతున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, బంకర్‌లో ఫైర్‌కోల్ మండుతున్న, ఫ్లో ఫీ దర్‌లో వాటర్ సంప్‌నిండి నీరు నిలిచిపోయిన, ఫైలర్ క్వారీలో ఫైర్ కోల్ వెట్టింగ్ చేయకుండా వచ్చి ఫీడర్‌లో పోయడం వల్ల కార్మికులకు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉన్న యాజమాన్యం కేవలం ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ మీద లేకుండా ఉన్నదని ఎద్దేవ చేశారు. రాబోయే మూడు రోజుల సమయంలో సమస్యలు పరిష్కరించకుంటే సోమవారం నుంచి ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన వారం చేయనున్నామని, దాని వల్ల కూడా యాజమాన్యంలో స్పందన రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ సెగ్గాం శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ అల్లి రమేష్, రాజ్‌కుమార్, సమ్మయ్య, కిషోర్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ శివ అన్నారు. గురువారం మండలంలోని మూలసాల గ్రామంలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజీలపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్సు సర్వీస్‌ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆరోగ్య, శిక్షణ వివరాలు ఆన్‌లైన్ విధానంపై అవగాహన

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాయలంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియాలోని అన్ని విభాగాల ఉద్యోగులకు మెడికల్, శిక్షణ వివరాలను ఆన్‌లైన్ విధానంపై డిజిఎం ఐటి హరి శంకర్ గురువారం అవగాహన కల్పించారు. ఎస్‌ఓటూజిఎం బచ్చ రవీందర్‌తో కలిసి ఐఎన్ఈ, పిఎంఈ, విటిసి శిక్షణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ శ్రీరంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**ప్రభాతవార్త కన్నాయిగూడెం, మార్చి 21:**

మండలంలో గురువారం తహసిల్దార్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రంను ఎర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ సలీమ్ తెలిపారు. గురువారం నుండి ఆధార్ నమోదు కేంద్రంలో చిరునామాల మార్పిడి, కొత్త ఆధార్ కార్డ్‌లు, వేలిముద్రల మార్పిడి సేవాలు అందుబాటులో ఉంటాయని తహసిల్దార్ అన్నారు. ఆధార్‌కార్డ్, మీసేవా కేంద్రలనిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించినా ప్రకారం చార్జిలు ప్రజల నుండి తీసుకోవాలని అన్నారు.

## నేడు బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

### హాజరుకానున్న గరికపాటి మోహన్ రావు

### బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్

**ములుగు, మార్చి 21, ప్రభాతవార్త :**



నేడు ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాలులో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ బిజెపి మహుబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ హాజరుకానున్నారు. ఉదయం 8 గంటలకు గట్టమ్మ తల్లి దర్శనం, 9 గంటలకు రామప్ప దర్శనం చేసుకొని 10 గంటలకు పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని ఆయన తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**పాల్వంచ, మార్చి 21 – ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక సదుపాయాలు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డీఏవీ మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని ఆమె సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలన్నారు. ఇన్విజిలేటర్లు ఎటువంటి పొరాపట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆమె వెంట ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ వివేక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



ఏటూర్‌నాగారం, మార్చి 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు పోలింగ్ బూత్‌లను గురువారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జిత్ సందదర్శించారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, ఎంఈవో సురేందర్, డిటి రాజేశ్వరరావు, ఆర్ఐ కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, పాల్గొన్నారు.

## మొక్కలు నాటంటి పర్యావరణాన్ని రక్షించండి

ఏటూర్‌నాగారం, మార్చి 21, ప్రభాతవార్త: ప్రపంచ అటవీదినోత్సవం సందర్భంగా గురువారం ఏటూర్‌నాగారం సౌత్ రేంజ్ ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు అటవీశాఖ అధికారులు మరియు సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటంటి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ నరేందర్, డివైఆర్‌వో ప్రహల్లాద్, రవీంధర్, రవి, ప్రభాకర్, దయానంద్, సాగర్, రజనీకాంత్, శ్రీను, అమీర్‌పాషా, త్రినాథ్, రాజు, రమేష్, రఘురామ్, సుధాకర్, పవణ్, జ్యోతి, రాణి, సుమలత, అనూష, సాంబయ్య, హరీశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.




# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో
### పోలీస్ కమిషనర్ సునీల్‌దత్




క్రైం ఖమ్మం, మార్చి21, ప్రభాతవార్త:- పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముందు జాగ్రత్తగా హిస్టరీ షీటర్లు, చెడు నడత కలిగిన రౌడిషీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడిషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోబాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12ఎఫ్ఎస్టి, 15ఎస్ఎస్టి, 2ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24/7 నిఘా ఉండాలన్నారు. అదే విధంగా సాధారాణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్ వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపధ్యంలో పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నమోదు అయిన కేసులు, చార్జీషీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్‌పై విస్తృత ప్రచారం చేయాలని, యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమీషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్ధవంతంగా విధుల నిర్వహిం చాలని ఆదేశించారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లుగా విభజించి ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లకు బాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏఎస్‌పి అవినాష్‌కుమార్ పాల్గొన్నారు.

## మన ఇసుక మన వాహనం ప్రారంభించిన తహసిల్దార్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్ర యాలు నిర్వహించనున్నట్లు బూర్గంపహాడ్ మండల తహ సిల్దార్ ముజాహీద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్‌లైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌక ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాధన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. మొదటగా సోంపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఆయా రీచ్‌లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద ప్రభుత్వ ఉద్యోగు లను ఉంచనున్నట్లు తెలిపారు. శ్యాండ్‌బాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమా నులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ స్కెల్ మేసేజ్ చేయడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు వీలు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, ఎస్ఆర్‌వో రామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు
- సరిహద్దు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశంలో ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మార్చి 21 - ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చరనయలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లాలోని సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏరార్పటు చేరశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతితో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల్లో అక్రమంగా నగదు మదనయం సరఫరాను నిరోదించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను, 10 ఇంటర్ డిస్రేక్ట్ బోర్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ డీఎస్పీ జంగారెడ్డిగూడెం డీఎస్పీ, పోలవరం డీఎస్పీ, సరిహద్దు

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## వాహనాలు తనిఖీ చేసిన ఏసీపీ నర్సయ్య





దేవరుప్పుల, మార్చి21 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం దేవరుప్పుల మండల శివారు మొండ్రాయి స్టేజీవద్ద పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని, మద్యం డబ్బు అక్రమంగా సరఫరా చేయరాదని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో దేవరుప్పుల, కొడకండ్ల ఎస్ఐలు చెన్నకేశవులు, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# అక్కరకు రాని ఐటిడిఏ పనులు...!

**-గత ఏడాది ప్రహరీ గోడ నిర్మాణం**
**-ఈ సారి ప్రహరీ గోడ కూలగొట్టి గేట్లు పెట్టిన వైనం**
**-అక్కరకు రాని పనులతో దుబార అవుతున్న లక్షల నిధులు**
**-పాఠశాలల్లో ఈ దుబార పనులపై స్క్రీనింగ్ చేస్తున్న కొత్త ప్రాజెక్టు ఆఫీసర్**

మేడారం, ప్రభాతవార్త :

ఆశ్రమ స్కూల్‌లలో చేపట్టిన ఐటిడిఏ చెక్‌పోస్టు పనులు అక్కరకు రాని విధంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులు చదువుకునే ఆశ్రమ స్కూల్‌లలో నెలకొన్న సమస్యలను పక్కకు నెట్టి పనికి రాని పనులను తలకు మాసిన విధంగా అధికారులు చేయడం ఆరోపణలకు దారి తీస్తుంది. తాడ్వాయిలోకి ఆశ్రమ స్కూల్‌లలో చెక్‌పోస్టు నిర్మాణ పనులు చేస్తున్నారు. రెండు గదుల నిర్మాణం దానికి అటాచ్‌గా చెక్‌పోస్టు పెట్టడం, పాత గోడ కూలగొట్టి కొత్త గోడను నిర్మించడం, ఈ క్రమంలోనే మిగతా 9 ఆశ్రమ స్కూల్ లలో ఇలాంటి పనులే చేస్తు న్నారు. మొదటి దఫాగా ఈ 9 పాఠ శాలలో పనులు పూర్తి అయితే మిగతా పాఠ శాలల్లో కూడా ఈ పనులు చేపట్టే విధంగా అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆశ్రమ స్కూల్‌లలో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈఈ



కేటగిరి అధికారి ఈ పనులకు ప్రతి పాదనలు పంపడం, పనులు ఉపయోగంలోకి వస్తాయా .. రావా అనేది పరిశీలించకుండా గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ నిధులు మంజూరు చేశారు. దీంతో ఇంజనీరింగ్ అధి కారులు ఏడాది కాలంగా పనులు చేపడు తున్నారు. ఇదిలా ఉండగా ఆశ్రమ స్కూల్‌లలో మరుగుదొడ్ల రిపేర్లు మరమ్మత్తులకు వచ్చాయి. దోమల బెడద ఎక్కువగా ప్రబలింది. ఈ సమస్యలను వదిలి చెక్‌పోస్టుల పనులపై దృష్టి పెట్టారు. పాఠశాల నిర్వహకులు పలు దఫాలుగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఐటిడిఏ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అవేమి పట్టించుకోకుండా వారి పని వారు చేసుకుపోతున్నారు. లక్షల రూపాయలు విలువ చేసే పనికి రాని పనులు అవినీతికి అద్దం పడుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని అంటున్నారు. కోట్లాది రూపాయల ఇదిలా ఉండగా కొత్తగా వచ్చిన ప్రాజెక్టు అధికారి 15 రోజులుగా దినపత్రికల్లో వచ్చే కథనాలకు స్పందించి పలు పాఠశాలలను సందర్శించి స్క్రీనింగ్ చేయడం ప్రారంభించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకోవడం ఇందుకు కారణమయ్యే పనులను చేయించాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

# మండల కేంద్రంలో అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ

**-రోడ్డు విస్తరణ చేశారు. డ్రైనేజీ నిర్మించడం మరిచారు**
**-దోమలకు నిలయంగా మారిన నల్లబెల్లి**
**-దుర్వాసనకు చిరునామాగా బస్టాండ్ కూడలి**

నల్లబెల్లి, మార్చి 21, ప్రభాతవార్త

గత ప్రభుత్వం కోట్ల రూపాయలతో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్పటికి డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక ఎక్కడి మురికి నీరు అక్కడే నిలిచి దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గత నాలుగు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం శనిగరం జాతీయ రహదారి నుండి నల్లబెల్లి మండల కేంద్రం ఊరు చివర వరకు ప్రధాన రహదారిని కోట్ల రూపాయల ఖర్చుతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. దీంతో డ్రైనేజీ నీరు ఎక్కడికి అక్కడే ఆగిపోయి చెత్తతో కూరుకుపోయి దుర్వాసనతో దోమలకు నిలయంగా మారింది. సాయంత్రం నాలుగు గంటల నుండి దోమల ప్రాబల్యం ఎక్కువై ప్రధాన రహదారి వైపు ఉన్న వివిధ షాపులకు వారి అవసరాలకు నిమిత్తం రావాలంటే గ్రామస్తులు భయబ్రాంతులకు గురవుతున్నారు. మరోపక్క బస్టాండ్ కూడలి పరిసర ప్రాంతాలలో సైతం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం. వ్యర్థ పదార్థాలతో నిండి ఉండడంతో వచ్చే ప్రయాణికులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకుంటున్నారు. పట్టణాన్ని తలపించే





విధంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని రోడ్లు ఉన్నప్పటికి డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక దోమలకు నిలయంగా మారి అనారోగ్యాల పాలై ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. వర్షాకాలంలో సైతం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షపు నీరు మురుగు నీరుతో కలిసి లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇండ్లలోకి వచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరి వేల రూపాయలు ఖర్చు చేసుకున్న దాఖలాలు ఉన్నాయని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే డ్రైనేజి వ్యవస్థను పటిష్ట పరిచి మురుగు నీరు ఎక్కడ నిలవకుండా నేరుగా వెళ్లే విధంగా ప్రతిపాదనలు ఏర్పాటు చేసి నాణ్యతతో కూడిన పనులను చేపట్టి ప్రజలను అనారోగ్యం పాలు కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వేసవికాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూసుకోండి

**సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

వాజేడు, మార్చి 21, ప్రభాతవార్త:

వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా ప్రతిపాటి అధికారులను ఆదేశించారు. గురువారం వాజేడు మండల పరిషత్ కార్యాయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజాతో కలిసి త్రాగునీటి సరఫరా పై మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క లెక్టర్ మాట్లాడుతూ మండలంలో నీటి ఎద్దగి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేవసి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకండా త్రాగునీరు అందించాలని ఆమె అన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథవాటర్ ట్యాంకులద్వారా నీటి సరఫరా చేయాలని, అటవీ





ప్రాంతంలో ఉండే గిరిజనులకు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించాలని అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని, గ్రామాల్లో ఉండే బోర్‌వెల్స్, హ్యాండ్ పంప్స్‌లను పనితీరును పరిశీలించాలని, ప ని చేయని బోర్ వెల్స్, హ్యాండ్ పంపులను మర మ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మారంలోని వాటర్ ట్యాంక్ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులలో వేగం పెంచి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఏప్రిల్ 25లోగా పూర్తి చేసి వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఎన్‌పిడిసిఎల్ డిఈ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశం, డిసివో సర్దార్ సింగ్,ఎంపిడివో విజయ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపివో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


## నేడు మంత్రి సీతక్క పర్యటన

ప్రభాతవార్త కన్నాయిగూడెం మార్చి 22

కన్నాయిగూడెం మండలంలలో శుక్రవారం రోజునా తెలంగాణ రాష్ట్ర పంచాయితి రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు యం డి అప్సర్‌పాష తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యాలో పాల్గోనాలని పిలుపునిచ్చారు

## శివయ్యకు సూర్య కిరణాభిషేకం

గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త



గూడూరులోని సనాతన శివాల యంలో గురువారం అధ్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. నిత్యం భక్తుల నుండి అనేక అబి ్షేకాలు చేయించు కునే శివయ్యకు సాక్షాత్తు ఆ సూర్య భగవానుడే తన లేత కిరణా లతో అభిషేకం చేసాడు. ఈ దృశ్యం ఆలయ పూజా రులను, భక్తులను భక్తి పార వశ్యంతో పుల కింపజేసింది. శివ పార్వతులు విగ్రహాల రూపంలో భక్తులకు దర్శనమిచ్చే ఈ అరుదైన శివాలయంలో ఇలాంటి అరుదైన సంఘటనలు మరింత ప్రత్యేకతను సంతరించు కుంటున్నాయి. ఈనెల 8న శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఉత్సవాలు జరిగిన కొద్ది రోజులకే ఈ పవిత్ర దృశ్యం చోటు చేసుకోవడం భక్తులను ఆనంద పరవశులను చేసింది. గురువారం ఉదయమే భానుడి లేత కిరణాలు ఆలయ ప్రధాన ద్వారం గుండా నంది విగ్రహాన్ని దాటుకుంటూ ఎదురుగా ఉన ్న గర్భగుడిలోని శివలింగంపై ప్రసరించాయి. కొద్ది సేపు ఈ అద్భుత ఘట్టంతో శివలింగం తళతళా మెరిసిపోయింది. ఉదయం వేళ పూజలకై విచ్చేసిన ఆలయ పూజారితో పాటు పలువురు భక్తులు ఈ దృశ్యాన్ని వీక్షించి శివయ్య ముందు భక్తితో మోకరిల్లారు.

## వార్త కథనానికి స్పందన

**- ఆలయానికి సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఏఓకి ఆదేశాలు జారీ**
**-దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత**

వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :

వరంగల్ నగరంలోని మట్టెవాడలో భోగేశ్వర ఆలయ భద్రతకోసం సీసీకెమెరా ఏర్పాటు చేయగా ఆలయ ఏవో తన సిబ్బందితో సీసీకెమెరాకు సంబంధించి వైర్లు కట్‌చేయడం జరిగిందని "వార్త దినపత్రికలో" ప్రచురించగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత వెంటనే వార్తకు స్పందించి ఆలయ భద్రతకోసం సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. అనంతరం ఆలయ భద్రతకోసం ఈ నాలుగు సంవత్సరాలు సీసీకెమెరా ఏర్పాటు చేసి తనవంతు కృషి చేసినందుకు ప్రవీణ్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఔషధాలు.. ప్రైవేట్ అమ్మకాలు

మొదటి పేజీ తరువాయి :

ప్రభుత్వ ఔషదాలు ప్రైవేట్ మార్కెట్‌కు తరలించి అక్రమార్జనకు పాల్పడిన నిందితులు పట్టుపడ్డారు. పక్క సమాచారంతో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. రూ.80వేల విలువ చేసే మందులను, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్స్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఫార్మసిస్టు టి. నాగేందర్ ప్రభుత్వానికి సంబందించిన మందులు హైదరాబాద్‌కు చెందిన బలరాం దాసు అనే వ్యక్తికి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇంటో సోదా చేయగా ప్రభుత్వ మందులు లభ్యమయ్యాయి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ పంచనామ నిర్వహించి ఆ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు



# టెన్త్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్షాకేంద్రంలో మౌళిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా అధికా రులను ఆదేశించారు. జిల్లాలోని స్టేషన ఘన్‌పూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సందర్శించి పరీక్షల సరళిని పరిశీలించారు. అలాగే వైద్యశిబిరాన్ని పరిశీలించి వేసవిదృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాల న్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను సంబంధిత వివరాలు అడిగి తెలుసు కున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌తో లోనికి ఎవరిని అనుమతించవద్దని పేర్కొ న్నారు. అదే విధంగా డీఈవో, చీఫ్ సూప రింటెండెంట్‌ల నుంచి పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందిని తనిఖీచేసి అనుమ తించాల న్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాల న్నారు. ప్రహరీగోడ సరిగా లేని చోట భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని సూచించారు. అనంతరం గురు వారం నిర్వహించిన థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్) పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 6,698మంది విద్యా ర్థులకు గాను 6,691మంది విద్యార్థులు పరీక్షలకు



హాజరైనట్లు ఆయన తెలిపారు. అలాగే ఏడుగురు విద్యా ర్థులు గైర్హాజరయ్యారని, 99.90శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట రోడ్డుపై మంచినీటి పైపులై లీకేజీ

**నెలలు గడిచినా స్పందించని ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు**

**రోడ్డు తవ్వేస్తున్నారు... వదిలేస్తున్నారు**

**తవ్విన చోట బొందలు.. ప్రజల ఇబ్బందులు**

పోచమ్మ మైదాన్, మార్చి 21, ప్రభాతవార్త గ్రేటర్ వరంగల్ నగరంలోని మంచినీటి సరఫరా అయ్యే మెయిన్ పైపులు పగిలి నగ రంలో అనేక చోట్ల పదేపదే లీకేజీలు కావడంతో నగరంలోని కొన్ని ప్రాంతాలకు సరిగ్గా మంచినీరు అందక ఒకవేళ అందిన ఆ మంచినీరు లీకేజీలతో కలుషితంగా మారి రావడం నగరవాసులు ఆ నీరు తాగి అనారోగ్యాల పాలవడం జరుగు తున్నది. కొన్నిచోట్ల మంచినీరు సరఫరా కావడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులతో మొర పెట్టు కున్నా ఎన్నిసార్లు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ చుట్టూ తిరిగి అనేక ఫిర్యాదులు అందించిన సంబంధిత అధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఎన్నిసార్లు స్థానికులు మొర పెట్టుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు బల్దియా



అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరించడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహిం చడం చాలా కష్టం. సంబంధిత అధి కారులకు తెలపడం వారువిధి నిర్వ హణలో అనేక పనులతో బిజీగా ఉండడం వల్ల పట్టించు కోకపోవడం వారికి పరిపాటిగా మారింది. ప్రజలు స్థానిక సమస్యలపై ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాక చివరకు నగర వాసులు పదేపదే పత్రికల వారికి తమ గోడును వెలు బుచ్చుకు టుంన్నారు. ఈ విషయమై నగర ప్రజలు పలుమార్లు బల్దియా అధికారులకు, అలాగే ప్రజావాణిలో కూడా ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం అంతంత మాత్రమే. ఈ క్రమంలోనే వరంగల్ నగరం 22 డివిజన్ పరిధిలోని పోచమ్మ మైదాన్ గుడి దేశాయిపేట్ రోడ్డు లేబర్ అడ్డా సమీపంలో గత 3 నెలలుగా మంచి నీటి మెయిన్ పైపులైన్ లీకేజీ అవుతుందని స్థానికులు



ప్రజాప్రతినిధులకు సంబంధిత అధి కారులు తెలిపిన స్పందించడం లేదని స్థానిక ప్రజాప్రతి నిధులకు సంబంధిత అధికారులు తెలిపినా స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఓటువేసి గెలిపించిన ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలను ఫిర్యాదుల రూపంలో అందించినప్పటికీ స్పందించని అధి కారుల తీరు మారకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు.

# మీలో ఒక్కడిని చివరి వరకు మీతోనే..

**అందరికీ అందుబాటులో ఉంటా**

**ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మ మైదాన్, మార్చి 21, ప్రభాతవార్త వరంగల్ నగరంలోని 18వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి నమ్మిన ప్రజా ప్రతినిధులను వెన్నుపోటు పొడిచి పార్టీకి మోసం చేసి వెళ్లిన నాయకులను పట్టించుకోకండి కాలమే వారికి తగిన సమాధానం చెపుతుందన్నారు. పార్టీలో ఉండి స్థానిక ప్రజా ప్రతినిధి పేరును వాడుకుని అనేక అక్రమాలు, దందాలు చేసి పార్టీ ఓడిపోగానే వేరే పార్టీకి భయంతో వెళ్లిన వారి చిట్టా త్వరలోనే జనం ముందు బట్ట బయలు చేస్తామని అందరం కలిసి సమిష్టిగా కలిసి పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపు పంచుకుందామన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దొంగ హామీలను అమలు



చేయకుండా ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి లోతుగా తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతామని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని పూర్తిగా అమలు చేయకుండా మళ్లీ కొత్త డ్రామాలకు తెర లేపుతున్నారని మండి పడ్డారు. తూర్పు బిఆర్ఎస్ పార్టీలో ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని తాను ఎప్పటికీ మీ వెంటనే ఉంటానని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి చివరి వరకు పోరాడుతూనే ఉంటానని నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తాండ్ర భాస్కర్, ఐత అరుణ్, పోలేపాక ప్రశాంత్, మనోహర్, జక్కం దాస్, ప్రేమ్, మనోజ్, రంజిత్, శ్రీనివాస్, నవీన్, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఐపీఎస్ అధికారి

వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్మెంట్ అయిన 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అంకిత్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఐపీఎస్ అధికారికి శుభాకాంక్షలు తెలియచేశారు.



# వరంగల్ వార్త

## ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలని, నివేదికలను రోజువారీగా అందచేయాలని డిప్యూటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఎంసీసీ సోషల్‌మీడియా కంట్రోల్‌రూమ్, కాల్‌సెంటర్, ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహణ తీరుపై సమీక్షించారు. ప్రతీ నియోజకవర్గానికి మూడు ఫ్లయింగ్ సర్వేలెన్స్, మూడు స్టాటిస్టికల్ సర్వేలెన్స్, మూడు వీయోడి సర్వేలెన్స్ చొప్పున మూడు నియోజకవర్గాలకు 27బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనాలకు జీపీఎస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోషల్‌మీడియా టీమ్ రోజువారి నివేదిక ఇవ్వాలన్నారు. కాల్‌సెంటర్ నిరంతరాయంగా పనిచేయాలని, నమోదైన కాల్స్ వివరాలు తెలియచేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా నమోదైన ఫిర్యాదుల వివరాల నివేదిక అందించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఓటుహక్కు విశిష్టత తెలియపర్చాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, ఈడీఎం దుర్గారావు తది తరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త :




నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఆయా డివిజన్‌లలో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి 66డివిజన్‌లలో ప్రతీ డివిజన్‌కు సూక్ష్మ ప్రణాళిక తయారు చేయాలని స్థానికంగా ఉన్న పరిస్థితులపై అవగాహన ఏర్పర్చుకుని తగు పరిష్కార మార్గాలతో సిద్ధంగా ఉండాలని, తక్కువ నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించాలని,వేసవి కాలం దృష్ట్యా ఆయా డివిజన్‌లలో ఎన్ని చేతిపంపులు ఉన్నాయి, అందులో పనిచేసేవి ఎన్ని మరమ్మతు దశలో ఎన్ని ఉన్నాయో వాటికి సంబంధించిన ప్రోగ్రేస్ ఉండాలని, రెండు మూడురోజుల్లో మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకరావాలని, చివరి పాయింట్ వరకు ఉన్న గృహాలకు నీరు అందించాలని ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టత ఉండాలని, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వాల్వుల పనితీరు పరిశీలించాలని, ఈసందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్, బాబుసారంగం, కృష్ణమూరినత, రంగారావు, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## సెల్ టవర్ ఎక్కి యువకుడి హల్ చల్..!!

దేవరుప్పుల, మార్చి21 ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ అధ్యక్ష పదవి ఎంపిక విషయంలో తమ నాయకుడినే కొనసాగించాలని కోరుతూ ఓ కార్యకర్త సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ సృష్టించిన సంఘటన దేవరుప్పుల మండలకేంద్రంలో జరిగింది. దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో ఉన్న సెల్‌టవర్ ఎక్కిన ఉప్పుల బాబు పెద్దికృష్ణమూర్తి గౌడ్‌ను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడిగా తిరిగి నియమించాలని, పెద్ది కృష్ణమూర్తిని దేవరుప్పుల మండల అధ్యక్షునిగా నియమించేంత వరకు సెల్‌టవర్ దిగనని, తక్షణమే నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి వచ్చి కృష్ణమూర్తిని నియమిస్తానని చెబితేనే టవర్ దిగుతానని లేకుంటే దూకేస్తానని తెలిపారు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ చెన్నకేశవులు సంఘటన స్థలానికి చేరుకుని ఎమ్మెల్యేతో మాట్లాడిస్తానని, వెంటనే కిందికి దిగాలని కోరగా మాట్లాడిన తరువాతే కిందికి దిగుతానని బాబు డిమాండ్ చేశారు. గంటపాటు సెల్‌టవర్ ప్రాంతమంతా ఉద్రిక్తత నెలకొంది. స్థానిక నాయకులు ఈవిషయమై పెద్దికృష్ణమూర్తికి తెలియచేయగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఉప్పుల బాబుతో మాట్లాడి దిగాలని కోరగా కిందికి దిగడంతో అక్కడున్న పోలీసులు, ప్రజలు, కార్యకర్తలు ఊపిరిపీల్చుకున్నారు.



## పదవ తరగతి పరీక్షలను పరిశీలించిన అదనపు కలెక్టర్





జనగామ టౌన్, మార్చి21 ప్రభాతవార్త : గురువారం పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని జనగామ పట్టణంలోని స్టేషన్‌రోడ్డులోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రంలో విద్యార్థులకోసం ఏర్పాటుచేసిన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ మాస్‌కాపీలు జరగకుండా పర్యవేక్షించాలని చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్‌లను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సిబ్బంది ఉన్నారు.

## నూతన అధ్యక్షుడిని సన్మానించిన మండల నాయకులు



దేవరుప్పుల, మార్చి21 ప్రభాతవార్త : దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షునిగా నల్ల శ్రీరాములు మంగళవారం నియామకమైనందున దేవరుప్పుల మండల ఎస్సీ సెల్, బీసీసెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కదబాయిన గణేష్ అధ్యక్షతన గురువారం మండలకేంద్రంలోని అక్షరగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాములును శాలువాతో మండల నాయకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవరుప్పుల మండల సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల సురేష్‌బాబు, ఒడపల్లి రవీందర్, తోటకూరి పాండు కృష్ణ, సురంజన్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, రెడ్డిరాజుల రమేష్, మహ్మద్ రసూల్, వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడానికే ఝాన్సీరెడ్డి రాజకీయాల్లోకి వచ్చింది



### మండలపార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్

దేవరుప్పుల, మార్చి21 ప్రభాతవార్త : దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షునిగా నల్ల శ్రీరామ్ నియామకమైన సందర్భంగా మండల బీసీసెల్, ఎస్సీ సెల్ అధ్యక్షతన మండల కేంద్రంలోని అక్షరగార్డెన్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిపై పెద్ది వర్గీయులు కొంతమంది అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, 32గ్రామాలలో 22మంది గ్రామపార్టీ అధ్యక్షులు ఏకపక్ష తీర్మానం చేసి వారి అభిప్రాయాన్ని తెలుసుకొని తరువాతనే మండల అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నారని, ఆయా గ్రామాల పార్టీ నాయకులు అనేక సార్లు మండల అధ్యక్షుడిపై అనేకసార్లు ఝాన్సీ రెడ్డిపై ఆరోపణలు చేశారని, ఎన్నిమార్లు హెచ్చరించినా అతని ప్రవర్తన మార్చుకోకపోవడంతో అతనిస్థానంలో తనను నియమించిందని, అంతేగానీ అతనిని పార్టీనుంచి బహిష్కరించలేదని, జిల్లాస్థాయిలో మంచి పదవి ఆయనకు ఇచ్చే ఆలోచనలో ఉందని, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా చేస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వేలకోట్లు ఉన్న తమ నాయకురాలు పేద ప్రజలకోసం నిరుద్యోగులకోసం గొప్ప ఆలోచనలతో సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చిందని, దోచుకోవడానికి కాదని, ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని, రాబోయే ఎంపి ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, దేవరుప్పుల మండల సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల సురేష్‌బాబు, ఒడపల్లి రవీందర్, తోటకూరి పాండుకృష్ణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్‌రాజేష్‌నాయక్, ఆవుల సురంజన్‌రెడ్డి, రమేష్, రసూల్ పాల్గొన్నారు.

## బీజేపీ ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



తరిగొప్పుల, మార్చి21 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలంలోని స్థానిక గిరిజన తండాలలో బీజేపీ కార్యకర్తలను ఏకంచేస్తూ భువనగిరి పార్లమెంట్ గిరిజన మోర్చ ఆధ్వర్యంలో ఎస్టీ మోర్చ భువనగిరి పార్లమెంట్ ప్రభారి భూక్యా నరేష్‌నాయక్, జనగామ అసెంబ్లీ ఇన్‌చార్జి ఎస్టీ మోర్చ బానోతు రామకోటినాయక్‌లు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలియచేస్తూ దేశంలో ఒక పటిష్టమైన నాయకత్వానికి మరొకసారి అవకాశం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీలకు నేరుగా నరేంద్రమోదీ ప్రభుత్వ పథకాలు అందించారని, గిరిజనుల సాధికారత భారతీయ జనతాపార్టీ వల్లే అవుతుందని తెలియచేశారు. గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత, మేడారం సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ అందించిన ఘనత బీజేపీ పార్టీకే దక్కుతుందన్నారు. అదేవిధంగా ఒక బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని పార్లమెంట్ అభ్యర్థిగా నరపకటించడంపట్ల పార్టీ పటిష్టత తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, మండల ఉపాధ్యక్షుడు కొన్నెరాజు, బీజేపీ నాయకులు ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, ప్రవీణ్‌నాయక్, మహేష్‌నాయక్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## టైలర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలి

బచ్చన్నపేట, మార్చి21 ప్రభాతవార్త : యాభై సంవత్సరాలు దాటిన టైలర్ పనిచేసే ప్రతీ వ్యక్తికి రూ.5వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని టైలర్ల సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి అన్నారు. గురువారం మండలంలో టైలర్ల సమావేశంలో తిరుపతి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు టైలర్ల సమస్యల గురించి కొట్లాడుతూనే ఉన్నామని, ఇప్పటివరకు టైలరింగ్ చేసే వారిని చిన్నచూపుగా చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి టైలర్లకు ప్రతీ ఒక్కరికి ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇల్లు, 50ఏళ్ల దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, బ్యాంక్‌నుంచి నేరుగా వడ్డీలేని రుణాలు అందించి ఆదుకోవాలన్నారు. రెడిమేడ్ దుస్తుల వల్ల టైలర్లకు గిరికాలే బ్రతుకు భారంగా ఉందని, సీఎం ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. టైలర్లకు ప్రతీ మండలంలో స్కూల్ యూనిఫాం ఇచ్చి జీవనోపాధి కల్పించాలని వారు కోరారు. సమావేశంలో జి.నర్సింహులు, కె.సుధాకర్, ఎ.నర్సింగరావు, జి.రమేష్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కడియం

రఘునాథపల్లి, మార్చి21 ప్రభాతవార్త : మండలంలోని వెల్దిలో ఈనెల 20న విద్యుత్‌షాక్ గురై బర్ల రవి మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి చేరుకుని రవి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తు విద్యుత్‌షాక్‌తోనే మృతిచెందడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా కుర్చపల్లి ఎంపీటీసీ వట్టిపల్లి విజయ భర్త రాజిరెడ్డికి ప్రమాదవశాత్తు గాయాలు కాగా ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు చెంచు రమేష్, ద్యావర యాకయ్య, పెదగోని యాదగిరి, పెదగోని రాజు, బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి కళ్యాణం

చిల్పూర్, మార్చి21 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి క్షేత్రం రెండో తిరుపతిగా ప్రసిద్ధిగాంచింది. శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాలతో నేడు(శుక్రవారం) కళ్యాణం జరుగుతుందని ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. నేడు అత్యంత వైభవోపేతంగా జరగబోయే కళ్యాణానికి ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పర్యాటకులకు దూరం అవుతున్న పాఖాల

**-అధికారుల సమన్వయ లోపంతో నిలిచిన బోటింగ్**

**-మూతపడ్డ రెస్టారెంట్, రోజు రోజుకు తగ్గుతున్న పర్యాటకుల సంఖ్య**

**-ఫారెస్టు అధికారుల ఆంక్షలతో మరింత దూరం**



ఖానాపురం, మార్చి 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని పర్యటక రంగంలో మొదటగా గుర్తువచ్చేది పాఖాల సరస్సు వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో ప్రకృతి అందాల నడుమ అటవీ ప్రాంతంలో ఉన్న పాఖాల సరస్సును సందర్శించేందుకు గతంలో పర్యటకుల సంఖ్య అధికంగా ఉండేది. శని, ఆదివారాల్లో సరస్సును సందర్శించేందుకు పర్యాటకుల సంఖ్య అధికంగా ఉండేది. పాలకుల నిర్లక్ష్యమో కాని, ఫారెస్టు అధికారుల ఆంక్షలో కాని పాఖాల సరస్సు మాత్రం పర్యటకులకు దూరం అవుతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే కాకతీయ రాజులైన ప్రతాప రుద్రుడు 1213వ సంవత్సరంలో ఈ సరస్సును నిర్మించాడు. పాఖాల కట్టపైన కాకతీయుల కాలం నాటి శాసనాలు ఇనుప నాగళ్ల పురాతనమైన తూముల కట్టడాలు పర్యటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. చుట్టు అడవి ఉండి. మధ్యలో సరస్సు పాఖాల సరస్సు అందాలను చూడటానికి రెండు కళ్లు చాలవన్నట్లుగా ప్రకృతి అందాల నడుమ పాఖాల సరస్సు ఉండి. పర్యటకులను ఎంతగానో ఆకర్షించేది. ఈ సరస్సు 30 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. సరస్సు క్రింద దాదాపుగా 30వేల ఎకరాలు, సాగవుతుంటాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు ప్రపంచ స్థాయిలో కాలుష్యరహిత మంచినీటి సరస్సుగా ఏడో స్థానంలో ఉండగా భారతదేశంలో రెండో స్థానంలో నిలిచి అంతర్జాతీయ గుర్తింపు కూడా పొందింది.

**-వేసవిలో కూడా నిండుకుండలా పాఖాల....**

పాఖాల సరస్సులోకి గోదావరి జలాలను గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి 330 కోట్లతో గోదావరి జలాలను మళ్లించారు. నాటి నుండి పాఖాల సరస్సు క్రింద వేసవిలో కూడా పూర్తి స్థాయిలో సాగును చేపడుతున్నారు. మండుటెండలో సైతం సరస్సులో 24 ఫీట్ల నీళ్లతో నిండుకుండలాగా పాఖాల సరస్సు కనిపిస్తుంది.

**-ఫారెస్టు అధికారుల ఆంక్షలతో పర్యాటకులు దూరం....**

పాఖాల సరస్సు అందాలను చూడటానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి, జిల్లాల నుంచి కూడా పర్యటకులు అధిక సంఖ్యలో వచ్చేవారు. గత కొన్ని రోజుల నుండి వేరే జిల్లాల పర్యాటకులలేమో కాని నియోజకవర్గ ప్రజలు కూడా పాఖాలకు వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి. ఫారెస్టు అధికారులు టికెట్ పేరుతో జేబుకు చిల్లులు పెట్టడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. సరస్సు క్రింద వరి నాట్ల అనంతరం రైతులు, రైతు కూలీలు, కట్ట మైసమ్మ వద్ద మొక్కులు చెల్లించుకునేందుకు ఇక్కడికి రావడం ఆనవాయితీ. ఫారెస్టు అధికారులు అత్యుత్సాహంతో రైతు కూలీల మీద దాడులు, పర్యటకులపై దాడులు చేస్తున్నా కూడా కనీసం ఇదేంటని ప్రశ్నించే పాలకులు లేకపోవడంతో పాఖాలకు పర్యటకులు దూరం అవుతున్నారు.

**-ఈ ప్రభుత్వంలోనైనా పాఖాల అభివృద్ధి చెందేనా...!**

ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంత మంది నాయకులు వచ్చినా కూడా పాఖాల సరస్సు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. కాకతీయులు నిర్మించిన తూముల నుండి నీరు వృదాగా పోతున్న కూడా కనీసం మరమ్మత్తులు చేయలేని పరిస్థితుల్లో పాత ప్రభుత్వాలు ఉన్నాయి. తూముల వద్దకు వెళ్లేందుకు నిర్మించిన మెట్లు శిథిలావస్థకు చేరుకోవడంతో పోలీసులు ఆధ్వర్యంలో రైస్‌మిల్లుల అసోసియేషన్ నుండి చందాలు వసూలు చేసి పర్యటకులు చెరువులోకి జారిపడకుండా ఉండేలా మెట్లను కూడా నిర్మించారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా పాఖాల సరస్సు అభివృద్ధికి నోచుకోవాలని పర్యటకులు కోరుకుంటున్నారు.

**-నిలిచిన బోటింగ్....**

పాఖాల సరస్సులో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో బోటింగ్ చేస్తుంటే పర్యటకులను ఎంతో కనువిందు చేస్తుండేదని పర్యాటకులు మూడునాళ్ల ముచ్చటగానే పాఖాల సరస్సులో బోటింగ్ నిలిచిపోయింది. ఫారెస్టు, టూరిజం శాఖ అధికారుల సమన్వయ లోపంతోనే పాఖాలలో బోటింగ్ నిలిచిపోయింది. లక్నవరం, రామప్ప సరస్సుల్లో బోటింగ్ కొనసాగుతుంటే ఒక పాఖాల సరస్సులో మాత్రం బోటింగ్ ఎందుకు నిలిపివేశారని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. ఫారెస్టు అధికారులు సరస్సులో బోటింగ్ చేయవద్దని ఉన్నతాధికారులతో మాకు ఆదేశాలు వచ్చాయని బోటింగ్‌కు అడ్డుకట్ట వేశారు. చేసేదేమి లేక టూరిజం అధికారులు ఉనన బోట్లను ఇక్కడి నుంచి తరలించి పాఖాల సరస్సులో బోటింగ్ లేకుండా చేశారు. ఏదేమైనా కూడా అధికారుల సమన్వయ లోపంతో పాఖాల పర్యటకులకు బోటింగ్‌ను దూరం చేశారు. ఈ ప్రభుత్వంలోనైనా పాలకులు చొరవ తీసుకొని బోటింగ్ మొదలయ్యేలా చూడాలని పర్యటకులు కోరుతున్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వదూవరులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆశీర్వాదం

నెక్కొండ, మార్చి 21, ప్రభాతవార్త



మండలంలోని ముదిగొండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ కొర్లపాటి శైలజ ప్రభాకర్ కుమారుని వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, సంగాని సూరయ్య, లావుడ్య సరోజ హరికిషన్, బాదావత్ రవి, తాజా మాజీ సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లాల బావివద్ద మరమ్మత్తులు

నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త



త్రాగునీటికి ఎలాంటి సమస్య ఉండకూడదనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కమీషనర్, మున్సిపల్ అధికారులు నల్లాల బావివద్ద మరమ్మత్తు పనులు గురువారం చేపట్టారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సంపేట పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం నర్సంపేట పట్టణంలోని నల్లాల బావిని, ఫిల్టర్ బెడ్, వరమ్మతోటబావిని, స్వయంగా పరిశీలించి స్థానిక కమీషనర్, మున్సిపల్ అధికారులతో మాట్లాడి ప్రజలకు త్రాగునీటి సమస్య ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది నల్లాల బావి వద్ద మరమ్మత్తులు చేపట్టారు.

## వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన వేముల సునీత-రవిగౌడ్‌ల కుమారుడు దిలీప్‌గౌడ్ వివాహము చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన మచ్చిక హేమలత- దామోదర్‌గౌడ్‌ల కూతురు మనీష్‌గౌడ్‌తో మహేశ్వర ఫంక్షన్‌హాల్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ వివాహానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మన తెలంగాణ దినపత్రిక బ్యూరో కామగోని శ్రీనివాస్‌గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, ఎన్‌టీవీవీ ఉమ్మడి జిల్లా స్టాఫర్ అరుణ్‌గౌడ్, వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డా.బొమ్మెర కుమారస్వామిగౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజుగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, పట్టణ అధ్యక్షులు గండిగిరి గౌడ్, నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, తాబేటి రవిగౌడ్, బత్తిని సాంబయ్యగౌడ్, గౌడ సంఘం కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్‌గౌడ్, నాగెల్లి సారంగంగౌడ్, తదితరులు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు.



## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కార్యదర్శులు

నల్లబెల్లి, మార్చి 21, ప్రభాతవార్త



నర్సంపేట గ్రామీణ సీఐ బూర రాజగోపాల్‌గౌడ్‌ను స్థానిక పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, సుధాకర్‌లు నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రజలకు సేవకుడని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కర్తవ్య నిర్వాహణలో భాగంగా అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. నల్లబెల్లి మండల ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగపరుచుకొని అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి. పోలీస్‌శాఖకు సహకరించాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఖానాపురం, మార్చి 21, ప్రభాతవార్త



వాహనదారులందరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం వాహనాల తనిఖీని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అతివేగం ప్రమాదకరమని అన్నారు. సీటు బెల్టును ధరించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎలాంటి నిషేద ఉత్పత్తులు రవాణా చేయకూడదని వాహనదారులకు సూచించారు. ఏఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ సుమన్, సిబ్బంది ఎర్రయ్యతో పాటు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

నెక్కొండ, మార్చి 21, ప్రభాతవార్త

మున్నూరు కాపుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో మున్నూరు కాపుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు మాదాసు రవి, మండల ఉపాధ్యక్షులు బండి శివకుమార్, ప్రధాన కార్యదర్శి పదాల రవికుమార్, ఎడ్ల సురేందర్, యాసం హరికృష్ణ, సత్యనారాయణ, బైరు రాజాలు, మెండె రవికుమార్, ఎడ్ల సందీప్, నీలం రవి, చీకటి సుమన్, కోల సురేష్, మల్లయ్య, దానం రాజు, రావులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# రహదారుల కబ్జాకోర్లు

**నిద్రావస్థలో మునిసిపల్ అధికారులు**

**మా రోడ్డును మాకు ఇచ్చేవరకు పోరాడతాం**

**అక్రమ కట్టడాన్ని ఆపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి**

**గుట్టుచప్పుడుకాకుండా రాత్రి సమయంలో నిర్మాణ పనులు చేయిస్తున్న వైనం**

**పనులను అడ్డుకొని నిరసన తెలిపిన కాలనీవాసులు**





**మధిరరూరల్-ప్రభాతవార్త**

మధిర మునిసిపాలిటీలో పలు వార్డుల్లో రోడ్లను సైతం కబ్జా చేసి రియల్టర్లు బహుళ అంతస్థులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 13అడుగుల ఉండాల్సిన మునిసిపల్ రోడ్డును కొంతమేరకు కబ్జా చేసి ఇళ్ల నిర్మాణాలు, బహుళ అంతస్థులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నా మునిసిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మధిర మునిసిపాలిటీ 12వ వార్డులోని విజయవాడ రోడ్డులో మునిసిపాలిటీ రోడ్డును సైతం కబ్జా చేసి కొంతమంది రియల్టర్లు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రియల్టర్లు గుట్టచప్పుడు కాకుండా రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటుచేసి మరీ పనులు చేయిస్తుండటం విశేషం. 1992వ సంవత్సరం కంటే ముందే ఈ భూముల్లో కొంతమంది ఇళ్లు నిర్మించుకోగా 30, 18అడుగుల రోడ్లను విడదీసి రిజిస్ట్రేషన్లు చేశారు. కాలక్రమేణా మధిర అభివృద్ధిలో భాగంగా అనేక ఇళ్ల నిర్మాణాలు జరిగినప్పటికీ ఇప్పుడు కొంతమంది రియల్టర్లుగా అవతారమెత్తి ఎస్సీ కాలనీవాసుల నుంచి తక్కువ ధరలకు స్థలాలను కొనుగోలు చేసి వాటి పక్కనే ఉన్న రోడ్లను సైతం కలుపుకొని ఇళ్లనిర్మాణాలు చేపడుతున్నారు. మునిసిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు రియల్టర్లతో కుమ్మక్కై అందినకాడికి ముడుపులు దండుకొని పర్మిషన్లను జారీ చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే 12వ వార్డులో అక్రమంగా రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న కాంప్లెక్స్ పనులను కాలనీపెద్దలు, కాలనీవాసులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఇవేకాకుండా మధిర మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లను సైతం ఆక్రమించి బహుళ అంతస్థులు నిర్మిస్తున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డును కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మిస్తున్న రోడ్డు స్థానంలో సిమెంట్ రోడ్డు మంజూరైంది. కొన్ని అవాంతరాల మూలంగా అప్పట్లో ఆరోడ్డును వేయకుండా నిలిపివేశారు. ఇదే అదునుగా భావించిన రియల్టర్లు రోడ్డును సైతం కబ్జా చేసి కాంప్లెక్స్ నిర్మించేందుకు బుధవారం రాత్రే పనులు మొదలుపెట్టారు. గురువారం కాలనీవాసులు కాంప్లెక్స్ నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. ఇంతజరుగుతున్నా రియల్టర్లు కొంతమంది మధ్యవర్తులతో ఆరోడ్డు విషయమై బేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు, పాలకవర్గం కళ్లు తెరిచి రోడ్డును ఆక్రమించి చేపట్టిన కాంప్లెక్స్ నిర్మాణాన్ని నిలిపివేయించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. రోడ్డు నిర్మించకపోతే ఆందోళనలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో మధిరనుంచి దెందుకూరు వెళ్లే డొంకను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు ఎన్నిసార్లు సర్వే చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రియల్టర్ల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది.

ఇదిలా ఉంటే మధిర మునిసిపాలిటీలో బహుళ అంతస్థుల విజయానికొస్తే రెండు నుంచి మూడు అంతస్థులకు పర్మిషన్లు తీసుకొని ఐదారు అంతస్థులు నిర్మిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటం పట్ల పేద, మధ్యతరగతి ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. మునిసిపాలిటీ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజలు చిన్న షెడ్ వేసుకోవాలంటేనే అధికారులు ముప్పుతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్లు తాగిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల అండదండలతో బహుళ అంతస్థులు నిర్మిస్తున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్, టౌన్‌ప్లానింగ్ అధికారులు నిద్రను వీడి అక్రమ, బహుళ అంతస్థుల కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**సిమెంట్ రోడ్డు నిర్మించాలి...**

**పుల్లూరి బాబు, 12వార్డు మాజీ కౌన్సిలర్**



గతంలో అంతర్గత రోడ్డు స్థానంలో సిమెంట్ రోడ్డు మంజూరైంది. కొన్ని కారణాల వల్ల రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేశారు. ప్రస్తుతం కొంతమంది తమ రోడ్డును ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టారు. మునిసిపల్ అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని సీసీ రోడ్డు చేపట్టాలి.

**అధికారులు స్పందించకుంటే ఆందోళనకు దిగుతాం...**

**గట్టిగుండె రవి, కాంగ్రెస్ నాయకుడు**



తమ కాలనీలో విజయవాడ రోడ్డుకు పక్కగా ఉన్న మునిసిపాలిటీ రోడ్డు పడమరవైపు ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. గుట్టచప్పుడు కాకుండా రాత్రి సమయంలో కబ్జాదారులు లైట్లు ఏర్పాటు చేసుకొని ఈ నిర్మాణ పనులను చేపడుతున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించకుంటే ఆందోళనలు చేపడతాం.

**అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నా పట్టించుకోని అధికారులు**

**గద్దల రూతయ్య, కాలనీ పెద్దలు**



రోడ్డును ఆక్రమించి అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా చర్యలు తీసుకోకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఈ అక్రమ కట్టడాన్ని వెంటనే నిలిపివేయాలి.

**ఇది గతంలో ఉన్న రోడ్డే...**

**రెడపంగి జయ, కాలనీ పెద్దలు**



గత 25సంవత్సరాల నుంచి ఆరోడ్డు ఉంది. ఇప్పుడు కొత్తగా అక్కడ రోడ్డు లేదని కబ్జాదారులు రోడ్డును ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి రోడ్డును నిర్మించాలని కోరుతున్నాం.

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

## -డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని, ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుంటే వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉండి మనమందరం ఆరోగ్యంగా జీవిస్తామని కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి విద్యార్థులకు సూచించారు. ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బాలురు, మెట్టగూడెం మణుగూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. పచ్చని చెట్లు అనేవి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రిస్తాయని, వాతావరణం కలుషితమైనప్పుడు దానిలోని చెడును గ్రహించి



మనకు ప్రాణవాయువును అందిస్తాయని, అటువంటి చెట్లను నరకకుండా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తమ ఇంటిలో గాని, కళాశాలలో గాని పొలం గట్లలో గాని, ఖాళీ ఉన్న ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి ముఖ్యంగా ప్రజలకు పనికి వచ్చేవి. పండ్లకు సంబంధించిన మొక్కలు నాటి వాటి సంరక్షణను చూసుకుంటే అవి పెద్ద పెరిగి రుచికరమైన పండ్లను అందిస్తాయని, మీరు ఉన్నా లేకున్నా మీరు నాటిన మొక్క పెద్దదైనప్పుడు మిమ్మల్ని తప్పకుండా ప్రజలు స్మరించుకుంటారని ఆమె అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు మంచి మంచి సలహాలు సూచనలు ఇస్తూ తప్పకుండా మొక్కలు నాటించి వాటి బాధ్యతను చేపట్టేవిధంగా వారికి అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు మిట్టగూడెం నుంచి కళ్యాణపురం వరకు ర్యాలీ నిర్వహించి అడవుల యొక్క విశిష్టతను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లను నాటి వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోటని విభాగం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణ అందరి బాధ్యత

## -మణుగూరు ఎఫ్ఆర్‌వో జి.ద్వాలియా

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21 :**



అడవుల రక్షణ అందరి బాధ్యత అని అడవులను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మణుగూరు ఎఫ్ఆర్‌వో జి. ద్వాలియా అన్నారు. ఆయన గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మణుగూరు మండల కేంద్రంలో ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను నరికివేయడం మూలంగా అనేక నష్టాలు ఉన్నాయన్నారు. అడవులు ఉంటేనే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని అన్నారు. అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అడవులు అభివృద్ధి వలన జంతువులు, పక్షులు, వన్యప్రాణులు సంరక్షించబడతాయన్నారు. తొలుత మణుగూరు ఫారెస్టు డివిజనల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అక్కడి నుండి సురక్షా బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించాలి

**-తద్వారా జిల్లాలో అంగవైఖల్యాన్ని నివారించవచ్చు**

**-జిల్లా వైద్యఅధికారి కళావతిబాయి**

మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త

జిల్లాలో కుష్టువ్యాది గ్రస్తులను గుర్తించాలని తద్వారా జిల్లాలో అంగవైఖల్యాన్ని నివారంచవచ్చని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి కళావతిబాయి అన్నారు. గురువారం గుమ్మడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిధిలోని గిరిప్రసాద్‌నగర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో క్షేత్రస్థాయిలో స్పర్షలేని, మచ్చలుగాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని



ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి వద్దకు పంపించి నిర్ధారించాలని ఒక వేళ కేసును నిర్ధారిస్తే పూర్తికాలం చికిత్స తీసుకునే విధంగా ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్‌ను తనిఖీ చేసి పల్లెదవాఖాన వైద్యాధికారికి తగు సూచనలు చేశారు. సెంటర్ పరిధిలో గర్భిణీ స్త్రీలను 12వారాలలోపు నమోదు చేయానలి, గర్భిణి స్త్రీలు ప్రసవ అనంతరం గృహసందర్శన చేసి ఫాలోప్ చేయాలని రుగ్మతలు ఎమైనా ఉంటే దగ్గరలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ అంబరీష, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ కావేటి మంగమ్మ, డిప్యూటి పారామెడికల్ ఆఫిసర్ రవీందర్‌రావు, డిప్యూటి మాస్ మీడియా అధికారి ప్రసాద్, సిహెచ్ కృష్ణారావు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి, ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరాజు, శ్రీనివాస్, పురుషోత్తం, పర్యవేక్షకురాలు రత్నకుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి21,ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకర వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పెరుమాండ్ల జగన్నాధ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓటమికి సిపియం కట్టుబడి ఉందని అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీతో సీట్ల సర్దుబాటుకు తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు. దేశంలో మరోసారి మోడి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా ఉండడం కోసం బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా దేశంలో వ్యతిరేక పార్టీలన్ని కలసి ఇండియాకుటమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ఆదీనంలో ఉన్న నాలుగు ఎంపి స్థానాలను కూడా ఓడించడమే లక్ష్యంగా సీపిఎం పార్టీ పనిచేస్తుందన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 18మండలాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తగా సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటికోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. తక్షణమే ఎస్సారెస్పి జలాలు విడుదల చేయాలని, గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసిన బెల్లయ్యనాయక్

మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త



ఇటీవల తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా నియామకం అయిన తేజావత్ బెల్లయ్య నాయక్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ముఖ్య మంత్రిని సత్కరించారు. తనకు చైర్మన్‌గా పదవి అప్పగించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నామీద నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యత అప్పగించినందున ఆ పదవికే వన్నెతెచ్చేలా శాయశక్తులా కృషిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా పనిచేస్తానని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

**-మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి**

మరిపెడ, మార్చి21,ప్రభాతవార్త



దినదినంగా అభివృద్ధి పథంలో కొనసాగుతున్న మరిపెడ మున్సిపాలిటి అభివృద్ధికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మరిపెడ మున్సిపాలిటి కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని రామ్‌విలాస్ బజార్లో గత రెండు సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్న రోడ్డు విస్తరణ పనులను సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ప్రజలు ఇంటి, నల్ల పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. అక్రమంగా నూతన గృహ నిర్మాణాలు, నల్లాలు ఏర్పాటు చేయకూడాదని అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు విశాలంగా ఉన్నప్పుడే అన్ని వ్యాపారాలు సవ్యంగా సాగుతాయని ప్రజలు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాను సారం రోడ్డు విస్తరణ పనులకు సహకరించని వారి ఇండ్లను తొలగించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్‌తో మెరుగైన ఫలితాలు

**-సర్జన్ డాక్టర్‌సునీల్ దాచేపల్లి**

వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :



రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యాధునిక పద్ధతుల ద్వారా మోకాళ్ల అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తు మంచి ఫలితాలు సాధిస్తున్నామని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్‌కి హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తాను గాంధీ మెడికల్ కళాశాలలో చదువు అబ్యసించిన తరువాత పది సంవత్సరాలు లండన్‌లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగిందని 2014లో భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత లండన్‌లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులను ఇప్పుడు అమలుచేస్తూ 400రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు చేయడం జరిగిందన్నారు. చాలామంది శస్త్ర చికిత్సకు భయపడి ఇంజక్షన్లు మాత్రమే వేసుకుంటారని ఇంజక్షన్లతో పూర్తిగా నయం కాదని తెలిపారు. మొదటి రెండు స్టేజీలో ఇంజక్షన్ పనిచేస్తుందని మూడో స్టేజీలో పెయిన్‌కిల్లర్ లేకుడా మందులతో నడిపిస్తారని, నాలుగో స్టేజీలో మాత్రం తప్పకుండా ఆపరేషన్ చేయాల్సిందేనని తెలిపారు. వందలో తొంభైతొమ్మిది మంది కాల్షియం టాబ్లెట్లు వాడాలని సూచించారు. తక్కువ ఖర్చులో అత్యాధిక సర్జరీని సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,మార్చి21,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వేలాది మంది హమాలి కార్మికులు పనిచేస్తున్నారని వారి సంక్షేమం కోసం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జానర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం ఎం.శివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న హామాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అన్నారు. గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామాలిల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున హామాలి కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, వారి మిత్ర పక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు హెచ్.లింగయ్య, ఎం.శివకుమార్, ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, పర్వత కోటేష్, మోహన్, చంద్రు, వీరన్న, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి**

మరిపెడ,మార్చి21,ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి, జి.పద్మలు అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీ, బొడామృతతండా, లోక్యతండా, కస్నాతండా అదేవిధంగా మండలంలోని ఉల్లేపల్లి శివారు మాలోతు తండాలో అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆహార నియమాల్లో అధికంగా చిరుదాన్యాలు ఉపయోగించాలన్నారు. అదేవిధంగా పోషణ విలువలు అధికంగా ఉండే పాలు, గ్రుడ్లు, పప్పు దినసులు, తాజా ఆకుకూరలు, పండ్లు తదితర వాటిని తీసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్ల కారంపూడి శ్రీమతి, లక్ష్మి, రాంబాయి, రాధ, సావిత్రి, కోటేశ్వరి, స్వరూప, సరిత, సులోచన, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు మృతి

ఐనవోలు,మార్చి21,,ప్రభాతవార్త



వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పంట దిగుబడి సరిగా రాక అప్పుల పాలై మనస్ధానం చెందిన యువకుడు ఉరేసుకొని మృతి చెంది సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది.ఎస్సై గైకడి అనిల్‌కుమార్ తెలిపిన కథనం మేరకు ఐనవోలు గ్రామానికి చెందిన బరిగెల ప్రశాంత్(28)గత మూడు సంవత్సకాల నుండి భూమిని కౌలుకు తీసుకుని సాగు చేయగా పంటలు సరిగా పండక పెట్టుబడికి తెచ్చిన అప్పుల విషయంలో మనస్తానం చెంది సాయంత్రం 5గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడు.ఇది గమనించిన మృతుడి భార్య వెంటనే ఆసుపత్రికి తరలించగా రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతుడి భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి ఒక కుమారుడు ఉన్నాడు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

<u>మోత్కూరు ప్రభాతవార్త:</u>

గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న, పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం మారితే బ్రతుకులు మారుతాయని గ్రామపంచాయతీ కార్మికులు ఆశించారని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కలల్పించి, ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ప్రతినెల చెల్లించాలని, కారొబార్, బిల్ కలెక్టర్‌లను



అర్హతను బట్టి, కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా, నియమిస్తూ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ మోటార్స్ షోరూమ్ సేవల అద్భుతం

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ లక్ష్మీ మోటార్స్ సంస్థ గత 14 సంవత్సరాల నుండి వినియోగదారులకు చేస్తున్న సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం చేనేత సహకార సంఘంలో రూ.99కే వాహనాలు సర్వీసింగ్ చేసి వాషింగ్ చేసి ఇవ్వడం చాలా అద్భుతమని, వినియోగదారులు ఉపయోగించుకొని లాభదాయకంగా వారి ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గత 14,15 సంవత్సరాల నుండి ఆర్థికంగా ఉన్న వారికి లేని వారికి పేద కుటుంబాలకు కూడా తక్కువ వడ్డీ రేటుకే వాహనాలనుస్తూ వారి దగ్గర డౌన్ పేమెంట్ లేకుండా వారి పథకంలో చేర్చుకొని వినియోగదార్ల సహకరిస్తున్నందుకు లక్ష్మి మోటార్ మేనేజ్మెంట్ మెట్టు మంగేష్, మెట్టు



గణేష్కఉ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి హవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండం రామచంద్ర గౌడ్, చేనేత సహకారం రాష్ట్ర సభ్యులు లక్ష్మీనారాయణ, వెంట నాగేష్, శ్రీ లక్ష్మి షో రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండిపోయిన పోలాలకు నష్టపరిహారం చెల్లించాలి

## -పాదూరి గోవర్ధని శవిధర్ రెడ్డి

<u>వేములపల్లి ప్రభాతవార్త:</u>

మండలంలో బోర్లు, కాలువ కింద ఎండిపోయిన పొలాలకి ఎకరానికి 30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని వేములపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గోవర్ధని, సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు అరుగాలం



కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని, రైస్ మిల్లుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో వందల ఎకరాలలో పొలాలు నీరులేక ఎండిపోయి రైతాంగం కనీస పెట్టుబడులు రాక రైతులు లబో దిబోమని మొత్తుకుంటున్నారని, నీరందకెండిపోయిన ప్రతి ఎకరాకు రూ.30వేలు పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

<u>మాడ్గులపల్లి ప్రభాతవార్త:</u>

గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగా మోత్కూర్ సెక్టార్ సూపర్ వైజర్ పరిమి రజిని అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం పాములపాడు-2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదగాలంటే పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మూడేళ్లలోపు పిల్లల్లో శారీరక మానసిక ఎదుగుదలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన పోషకాహారం చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలు గురించి గర్భిణులు బాలింతలకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు నాగయ్య, కృష్ణ, అంగన్వాడీ టీచర్లు యాతం లలిత, కుర్రి లక్ష్మి, కుర్రి జయమ్మ, ఆయాలు వసంత నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహిళా కుటుంబ సభ్యులను పరామర్శించిన చామల

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>

మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి ఇటీవల తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. గురువారం ఆమె దశ దినకర్మకు టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం విద్యుత్ శాఖ నుంచి రావాల్సిన నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో పిల్లల చదువుల కోసం అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొర్రి బాలమ్మ, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నిరంజన్ రెడ్డి, నిమ్మనగోటి జోజీ, పర్రెపాటి యుగంధర్, గ్రామ



శాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, బోనాల నగేశ్, సతీష్ రెడ్డి, మొర్రి శ్రీనివాస్, గద్దగోటి రవి లలిత, గూడేపు నాగరాజు, చెడే మహేందర్, సూరారం నవీన్, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపుల్లో స్టాకులను పరిశీలించిన ఎక్సైస్ సీఐ మల్లయ్య

<u>శాలిగౌరారం ప్రభాతవార్త:</u>

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నకిరేకల్ సర్కిల్ పరిధిలోని మండలాల్లో ఉన్న వైన్ షాపులలో మద్యం స్టాకులను పరిశీలిస్తూ ఉన్న ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎస్సై భాను ప్రకాష్, కానిస్టేబుల్, వాటి యొక్క రికార్డులను ఏ రోజుకు ఆ రోజు ఈఎస్‌కు అప్డేట్ చేస్తున్నారు.



# పార్లమెంటు ఎంపీ సీటు బీసీలకే కేటాయించాలి

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అన్నారు. ఓట్లు వేసేది మేము సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు. ఆయన అన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

<u>రామన్నపేట, మార్చి21 ప్రభాతవార్త</u>



ప్రస్తుత సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సింగిల్‌విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మనగేష్ సూచించారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో న్యాక్ సంస్దవారు మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా శిభిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం సైదమ్మ కత్తెర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇలాంటి శికణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అవసరాలను మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి కల్లూరి నగేష్, న్యాక్‌సంస్ద శిక్షకురాలు నవ్య, పావిరాల మత్స్యగిరి, బైకాని నర్మద, జనపాల లక్ష్మణ్, గట్టు నరసింహ, నాంపల్లి ఉషారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నికిత, పూజ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చామల పరామర్శ

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త నేవూరి మహిపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందగా గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మహిపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు నేవూరి నర్సిరెడ్డి, మయమ్మలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెష్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, బీసు శ్రీకాంత్, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్ రెడ్డి సంజీవ రెడ్డి, మొగుళ్ల వెంకట్ రెడ్డి, మలిపెద్ది శ్రీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల రాజు, మదూరి ప్రశాంత్ రెడ్డి, పంగ వెంకన్న, చిర్రగూడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రక్తదాన శిబిరం

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మోత్కూర్‌కు చెందిన శ్రీ లక్ష్మీ మోటార్స్ వారు 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మెగా సర్వీస్, ఎక్స్చేంజ్ కార్నివాల్ కార్యక్రమంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ లక్ష్మీ మోటార్స్ అధినేత మెట్టు మంగేష్, రెడ్ క్రాస్ మోత్కూరు మండల అధ్యక్షుడు ఓ.సత్యనాథ్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. యువకులు, ఉత్సాహవంతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం అందరూ చేయాలని కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల వివిధ కారణాల నేపథ్యంలో మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ గురువారం పరామర్శించారు. మండలంలోని గాజులగట్టు శివారు తండాకు చెందిన కొర్ర సూక్య అనే కాంగ్రెస్ నాయకుడు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పడమటితండాలో అజ్మీర భూలి, దాని శివారులోని కొర్రతండాలో బానోతు బాలు, మాన్‌సింగ్‌తండాలో భూక్య రంగమ్మలు కూడా ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే వారి కుటుంబాలను కూడా పరామర్శించారు. మృతుడు బాలు ఇద్దరు కుమార్తెల విద్యాభ్యాసం కొరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గూడూరు శివారు చంద్రుగూడెం సమీపంలోని తాళ్లతండాలో నాలుగు రోజుల క్రితం విద్యుదా ఘాతంతో మృతి చెందిన రైతు మాన్‌సింగ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ లింగాల వెంకటేశ్వర్లు ఓ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇంటి వద్ద మృతి చెందగా అక్కడికి వెళ్లి



జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాల వద్ద పూలు చల్లి ఎమ్మెల్యే నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోతు కొమ్మలు, చంటి స్వామి, వీరస్వామి, యాకయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలి

*గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవి, వచ్చే వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ట్రాన్స్ కో మానుకోట డివిజనల్ ఇంజనీయర్ విజయ్‌కుమార్ ఆదేశించారు. గూడూరులో గురువారం గూడూరు, అయోధ్యాపురం విద్యుత్ సెక్షన్లకు చెందిన సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ఈ రెండు సెక్షన్ల పరిధిలోని 11 కెవి లైన్ల సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన వ్యవసాయ బావుల కనెక్షన్లకు సంబంధించి పనులు వేగవంతం



చేయాలన్నారు. పనులు చేసే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో గూడూరు ఎడిఇ కవిత, ఎఇలు ప్రణీత్, అమ్ములు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగించాలి

*కేసముద్రం, మార్చి 21, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని డిఆర్‌డిఓ పురుషోత్తం కోరారు. ఎస్‌విఇఇపి కార్యక్రమంలో భాగంగా కేసముద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఓటరు చైతన య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సారి ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులను ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరచాలన్నారు. తప్పకుండా వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా ఓటర్ అవగాహనపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో అవగాహన




కలిగించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, డిపిఎం రాజు, ఎపిఎం రాజీర్, సిసి వెంకటనారాయణ, అశోక్‌పాల్, శ్యాం పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణి

*కేసముద్రం, మార్చి 21, ప్రభాతవార్త*




మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన పలువురు పాఠశాల విద్యార్థులకు మిడ్‌వెస్ట్ గ్రానైట్ సంస్థ నుండి సైకిళ్లు పంపిణి చేసారు. అర్పనపల్లి గ్రామం నుండి ఉప్పరపల్లి గ్రామంలోని పాఠశాలకు పలువురు విద్యార్థులు నిత్యం కాలినడకన వెళుతూ ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆ గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ మిడ్‌వెస్ట్ గ్రానైట్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాడు. వెంటనే స్పందించిన యాజమాన్యం ఆదేశాల మేరకు క్వారీ జిఎం వినయ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లయ్యల ఆధ్వర్యంలో అర్పనపల్లికి చెందిన 22 మంది విద్యార్థులకు గురువారం సైకిళ్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు స్వరూప, వెంకన్నలతో పాటు మోదం రాజు, చీర వెంకన్న, సంతోష్, అంగన్వాడీ టీచర్లు రేణక, సౌందర్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

*చిన్నగూడూరు,మార్చి21,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ సహకారంతో సిసిరోడ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు వీరబోయిన యాకన్న, నాయకులు శ్రీశైలం, గండి పైసుద్దిన్, బొమ్మ వెంకన్న, లింగన్న, కృష్ణ, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






# వావిలాల సెక్టార్ అంగన్‌వాడీలో ఫుడ్ ఎగ్జిబిషన్

*నెల్లికుదురు, మార్చి 21, ప్రభాతవార్త*



మండలంలోని వావిలాల అంగన్‌వాడీ కేంద్రాల సెక్టార్ పరిధిలో గర్భినీలు,బాలింతలు,చిన్నారులకు ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వావిలాల సెక్టార్ సూఫర్‌వైజర్ ఉషారాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...తన సెక్టారులో పోషకపక్షం కార్యక్రమంలో బాగంగా గర్భినీలకు శ్రీమంతాలు,అన్నప్రాసనలతోపాటు చిన్నపిల్లలు,కిషోర బాలికలను సమావేశానికి ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.కాగ కార్యక్రమంలో పోషక ఆహారాలపై కిషోర బాలికలు,గర్భినీలు,బాలింతలు,చిన్నారులకు నెల్లికుదురు సెక్టార్ సూఫర్‌వైజర్ అవగాహణ కల్పించగా,బాల్య ఆరంభదశ గురించిన సమాచారాన్ని ఉమెన్ ఎంపవర్ ప్రత్యేక అరుణ బాల్య వివాహాలు,లింగ వివక్షత,భ్రూణ హాత్యల గురించి అవగాహణ కల్గించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో షూపర్‌వైజర్లు ఉషా రాణి,మల ్లేశ్వరీ,విజయ ,నాగమణ ,వావిలాల పంచాయతీ కార్యదర్శి నాగజ్యోతి,ఎఎన్ఎం వసంత,ఎచ్ఎం అశాలు,అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలంలోని ధర్మారం,కంఠాత్మకూర్,రామక్రిష్టాపూర్ గ్రామాలలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నడికూడ ఏఈ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ధర్మారంలో 11 కేవీ విద్యుత్ లైన్లకు మరమత్తులు,చెట్ల కొమ్మల నరికివేత తదితర పనుల కారణంగా సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

# నగర ప్రజల కోసం ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్

## సంరక్ష హస్పిటల్ డైరెక్టర్ పోలా నటరాజ్

*పోచమ్మ మైదాన్, మార్చి 21, ప్రభాతవార్త*



సంరక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ వారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా గ్రేటర్ వరంగల్ నగరంలోని పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయని హస్పిటల్ డైరెక్టర్ పోలా నటరాజ్ తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్లు పాల్గొని అనేక సమస్యలతో బాధపడుతూ వస్తున్న ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారని, ఈ క్రమంలోనే శుక్రవారం పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# ఓటర్లను చైతన్యవంతం చేయాలి

### -ట్రైని కలెక్టర్ శ్రద్ధాశుక్లా

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిని ఓటు వేసే విధంగా చైతన్యవంతం చేయా లని ట్రైని కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ ఆధ్వర్యంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, అపార్మెంట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటరు చైతన్య కార్యక్ర మాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వ హించాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వ హించా లన్నారు. ఓటరు చైతన్యంపై పలు అవగాహన కార్యక్రమాలను స్వచనంచద సంస్థలు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్లు చేపట్టాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మిరమాకాంత్ మాట్లాడుతూ



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును ఎన్నికల్లో వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వై.వి.గణేష్, జీడబ్ల్యూఎంసీ కాజిపేట డిప్యూటి కమీషనర్ రవీందర్, డీఎంహెచ్‌వో డా.సాంబశివరావు, మెప్మా పీడీ భద్రునాయక్, డీడబ్ల్యూవో మధురిమ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

### -కేంద్ర బలగాలతో కవాతులో పాల్గొన్న కలెక్టర్, ఎస్పి

*మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు అన్నారు. కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్న నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌తో కలసి కేంద్ర బలగాలతో తహశీల్దారు కార్యాలయ సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మీదుగా బస్టాండ్ నుండి అయ్యప్ప ఆలయం నుండి తిరిగి తహశీల్దారు కార్యాలయ సెంటర్ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబందించి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాలు వస్తాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 1783పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించినా వారిపై చట్టప్రకారం



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా వర్గ విభేదాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించా లన్నారు. కవాతు అనంతరం ఎలక్షన్ కమిషన్ సూచించిన ప్రకారం విదులు నిర్వహించాలని పారామిలటరి దళాల అధికారులకు సూచించారు. ఈ కవాతులో ట్రైనీ ఐపిఎస్ పండరి చేతన్, జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పిలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

### -జీపీలో క్లస్టర్ లెవల్ సమావేశాలు నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*





ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. గురువారం జిల్లాలోని నర్మెట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డు రూమ్‌ను పరిశీలించారు. అలాగే రికార్డులను తనిఖీచేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఈజీఎస్ పెండింగ్ పనులన్నీ గుడువులోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదే శించారు. అలాగే గ్రామ పంచాయతీలో క్లస్టర్ లెవల్ సమావేశాలను నిర్వ హించాలని అన్నారు. ఈజీఎస్, శానిటేషన్ పనులపై యాక్షన్‌ప్లాన్‌లను త్వరగా రూపొం దించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరా తీశారు. అదేవిధంగా ఐకేపీ ద్వారా విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తికావాలని తెలిపారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో చెత్తను తొలగించి ప్రజల సౌకర్యార్థం కుర్చీలు లేదా బెంచీలు వేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ మహిపాల్, ఎంపీడీవో ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# పీహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*వాజేడు, మార్చి 21, ప్రభాతవార్త:*

వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) శ్రీజా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ ఆస్పత్రిలో నిర్వహిస్తున్న సేవలపై వైద్యాధికారి డా. మహేంధర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిలో అత్యవసర మందుల నిల్వలు లభ్యంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అస్పత్రిలో చికిత్స పొందుత్ను వారిని ఆస్పత్రిలో సేవలపై ఆరా తీశారు. ఈ సమయంలో కాన్పు కొరకు వార్డులో చికిత్స పొందుతున్న ఓ గర్భిణీ స్త్రీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్‌ను సందర్శించి మందుల స్టాక్‌ను పరిశీలించి స్టార్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అత్యవసరమైన డ్రగ్స్‌ను సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి సమకూర్చుకోవాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి మాస్ కాపియింగ్ జరగ కుండా జాగ్రత్తలు తీసు కోవాలని విద్యా శాఖ అధికారికి సూచిం చారు. విద్యా ర్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.



సెల్‌ఫోన్‌ను అనమ తించ వద్దని ఆదేశించారు. లోటు పాట్లకు తావులేకుండా పరీక్షలు ప్రశాం తంగా, సజావుగా జరిగే విదంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, మనీషా, ఎల్‌టి రజనీకాంత్ తదితరులున్నారు.

# పది పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



హన్మకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్, హసన్‌పర్తి మండలం భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సిక్తాపట్నాయక్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను విద్యార్థుల హాజరు శాతాన్ని కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# చెక్‌పోస్టును పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీ పంలో ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ సర్వేలెన్సు టీం (ఎస్ఎస్‌టి) చెక్ పోస్టును హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీలను గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వాహనాల తనిఖీలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చెక్‌పోస్టుకు నిర్వాహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.

# త్రాగునీటిపై క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలి

మొదటి పేజి తరువాయి :



మాట్లాడుతూ జిల్లాలో 461గ్రామ పంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయా లన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ప్రత్య మ్నాయ ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రజలకు నిరంతరం త్రాగునీరు అందించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా బోరుబావులు, హ్యాండ్ పంపులు మరామత్తులు చేపట్టాలని నీటి వనరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సి, ఎస్టీ మైనార్టీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరధ గ్రిడ్ ఈఈ సురేందర్, డిపివో హరిప్రసాద్, మిషన్ భగీరథ కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూరు, మరిపెడ, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్లు నరేష్‌రెడ్డి, శాంతకుమారి, వెంకటేశ్వర్లు, రవీందర్, బిసి, ఎస్సి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహ స్వామి, బాలరాజు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

*వాజేడు, మార్చి 21, ప్రభాతవార్త:*

వాజేడు మండలంలోని సమస్యాత్మాక పోలింగ్ స్టేషన్స్‌ను గురువారం జిల్లా ఎస్పీ డా. శబరీష్ పరిశీలించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలోని మురుమూరు, అరుణాచలపురం, కొంగాల మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్‌ను పరిశీలించి ఎన్నికలు సమర్ద వంతంగా నిర్వహించాలని, పోలింగ్ స్టేషన్స్ వద్ద తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం వాజేడు పోలీస్ స్టేష న్‌ను సందర్శించి క్రిమినల్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ములుగు డిఎస్పీ రవీంధర్, వెంకటాపురం సీఐ బండారు కుమార్, వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.